ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
స్త్రీలకు ప్రత్యేక అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 9 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 17 | Thursday 9 April 2026 | Vol.No 28 Issue No .17 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in

## మంత్రులపై బురదజల్లడమే
# బిఆర్ఎస్ పని

- వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం
- నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములపై నిందలు
- హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా
- మండిపడ్డ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,ఏప్రిల్8 : నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని

మిగతా 2లో..

## ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

- ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...
- అవసరమైన సహకారం మేం అందిస్తాం...
- సిఎస్ఆర్ నిధులపై పెనీల ప్రతినిధులతో రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్8 :సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు

మిగతా 2లో..



మిగతా 2లో..

## ఇరాన్‌తో యుద్ధానికి
# పక్షం విరామం

- 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్
- హర్మూజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్



## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

- ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ
- రూ.41,533.81 కోట్లు కేటాయింపు
- జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

న్యూఢిల్లీ,ఏప్రిల్8 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం నాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు

మిగతా 2లో..

## చేనేతలో టెండర్ల విధానం రద్దు చేయండి

- సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ,
- సిఎంతో భేటీ అయిన టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్

హైదరాబాద్,ఏప్రిల్8 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం

మిగతా 2లో..



## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

- వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన
- వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు




హైదరాబాద్,,ఏప్రిల్8 : తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో

మిగతా 2లో..



## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

- ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు
- నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు
- మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్8 : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా..

మిగతా 2లో..

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

- సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



హైదరాబాద్,ఏప్రిల్8 : కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్

మిగతా 2లో..

## బిజెపి చెప్పుచేతల్లో ఎన్నికల సంఘం

- ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు

న్యూఢిల్లీ,ఏప్రిల్8 : భారత ఎన్నికల సంఘం బిజెపి కింద పనిచేస్తోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇసిపై తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం ఉదయం తృణమూల్ కాంగ్రెస్ బృందం భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ని కలిసి.. పశ్చిమ

మిగతా 2లో..



## ఎక్కడ ఎన్నికలు జరిగినా
# తెలంగాణయే ఏటీఎం

- ఢిల్లీకి గులంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం
- కొత్త పార్టీతో సామాన్యులకు అండగా నిలుస్తాం
- కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం
- ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,ఏప్రిల్8 : దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం

మిగతా 2లో..



## కోర్టుతీర్పు వచ్చే వరకు ఆగలేరా

- అప్పడే వెళ్లి రైతులను వేధించాలా
- హైడ్రా తీరుపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ

సంగారెడ్డి,ఏప్రిల్8 :ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయబ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా

మిగతా 2లో..

## భవానీపూర్‌లో మమత నామినేషన్

- భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు
- నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి




కోల్‌కతా,ఏప్రిల్8 : పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత

మిగతా 2లో..

## పటిష్టంగా రహదారుల నిర్మాణం

అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం



అమరావతి,ఏప్రిల్8 : రాష్ట్రంలో ఉన్న 45 వేల కిలోమీటర్ల పైచిలుకు రహదారుల నిర్వహణ పటిష్ఠంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలని సూచించారు. రహదారులు, భవనాలు, రవాణాశాఖపై సచివాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. ప్రధానంగా రాష్ట్రంలో రహదారుల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగంపై సమీక్షలో

మిగతా 2లో..

## టిడిపి సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం

- పార్టీ నేతల తీరుపై లోకేశ్ అసహనం
- పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు సన్మానం
- మంగళగిరి టిడిపి కార్యాలయంలో లోకేశ్




అమరావతి,ఏప్రిల్8 : కొందరు పార్టీ నేతల తీరుపై మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర అసమనం వ్యక్తం చేశారు. ఇలా అయితే ఎలా అంటూ ఆగ్రహం కూడా వ్యక్తపరచారు. కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు నాయకులను నారా లోకేశ్ మందలించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి వరుసగా నాలుగు వారాలు కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ నిర్వహించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నారా లోకేశ్ బుధవారం టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ

మిగతా 2లో..

## చేనేతలో టెండర్ల విధానం రద్దు చేయండి

ఉండాలని కోరిన హైకమిషనర్. ానుకూలంగా స్పందించిన సీఎం రేవంత ఆయనకు శాలువాతో సన్మానించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎప్-130ఏ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్న లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎఎస్ఎల్ లో ఈ-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

## బిజెపి చెప్పుచేతల్లో ఎన్నికల సంఘం

బెంగాల్ రాష్ట్రంలో ఎన్నికలు భయరహితంగా, హింసారహితంగా, బెదిరింపులు, ప్రలోభాలు, దాడులు లేకుండా జరపాలని కోరింది. అయితే ఇసికి, టిఎంసి బృందానికి మధ్య ఏడు నిమిషాల పాటు సమావేశం జరిగింది. ఈ చర్చల్లో తాము చెప్పినవి వినకుండా ఇసి చీఫ్ జ్ఞానేశ్ కుమార్ ఇక్కడి నుంచి వెళ్లిపోండి అని అవమానించినట్లుగా టిఎంసి బృందం వెల్లడించింది. టిఎంసి బృందానికి జరిగిన అవమానంపై ఆప్ కన్వీనర్ కేజీవ్రాల్ స్పందించారు. ఎన్నికల సంఘం బిజెపికి అనుకూలం. బిజెపి చెప్పినట్టే పనిచేస్తుంది. బిజెపి నుంచి నేరుగా అందే ఆదేశాలను ఇసి తీసుకుంటుంటోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ విషయం ఇప్పుడు బహిరంగమైంది. ఇది అత్యంత దురదృష్టకరం అని కేజీవ్రాల్ ఎక్స్ పోస్టులో ఇసిని విమర్శించారు.

### పశ్చిమాసియాలో కాల్పుల విరమణ

### కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. ాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ ర్గి÷నైర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## కోర్టుతీర్పు వచ్చే వరకు ఆగలేరా

అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. ఈ మేరకు హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. బుధవారం అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు. ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

### తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు



ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

# మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని

చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హేట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.

## భవానీపూర్‌లో మమత నామినేషన్

నియోజకవర్గం భవానీపూర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే.ద

నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

## ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

వాషింగ్టన్,ఏప్రిల్8 :గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా-ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ -అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబెనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హోర్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం.

# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఎటిఎం

చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరపున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

## పటిష్టంగా రహదారుల నిర్మాణం

చర్చించారు. ఈ సమీక్షకు మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. మెరుగైన రహదారుల ద్వారా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావాలని పేర్కొన్నారు. అతి తక్కువ వ్యయానికే ప్రజా రవాణా జరిగేలా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇదిలావుంటే ఇటీవల తరచూ ప్రమాదాలకు గురవుతూ... ప్రజల ప్రాణాలను బలిగొంటున్న స్లీపర్ బస్సులను అవసరమైతే భవిష్యత్తులో రద్దుచేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే దీనిపై కేంద్రాన్ని సంప్రదించామని పేర్కొన్నారు. 'ప్రయాణించే రెండు ప్రాంతాల మధ్య దూరాన్ని లెక్కించి బస్సు గమ్యస్థానం చేరాల్సిన సమయాన్ని నిర్దేశిస్తార. అంతకంటే ముందే వెళ్తే బస్సును సిటీలోకి అనుమతించబోం. 300 కి.మీ., అంతకంటే ఎక్కువ దూరం ప్రయాణించే ప్రైవేటు బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లు ఉండాల్సిందే. రాత్రిపూట డ్రైవర్ నిద్రపోయేందుకు ఒక సీటు కేటాయించాలి. ఈ విషయాలను ప్రైవేటు బస్సు యాజమాన్యాలకు స్పష్టం చేశాం' అని మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నియంత్రణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం సచివాలయంలో సమీక్షించింది. రహదారుల వెంబడి స్పీడ్ గన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.40 కోట్లు మంజూరుచేసింది. డ్రైవర్‌ను, ఎదురుగా వచ్చే వాహన కదలికల్ని అంచనా వేసేలా ప్రతి బస్సులో రెండు కెమెరాలు ఏర్పాటుచేయాలని ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలను ఆదేశించాం' అని వివరించారు. 'కర్నూలు, మారేడుమిల్లి, మార్కాపురం బస్సు ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని తేలింది.

## ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....



తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం

కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు వారాల నుంచి కేడర్ సమావేశాలు నిర్వహించని పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, నాలుగు వారాల నుంచి గ్రీవెన్స్ నిర్వహించని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్ల నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని లోకేశ్ హుకుం జారీ చేశారు. ఇకముందు ఇలానే వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. నేతల పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని చెప్పారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని తెలిపారు. 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ ఆత్మీయ భేటీ అయ్యారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు. 'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొనియాడారు. ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం మరింతగా కష్టపడాలని, టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.

# సంపాదకీయం

## ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం !

అమెరికా-ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదించడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్ధంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో-ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని-20 శాతం మాత్రమే హోర్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు-డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

# వి బి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

### మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగాకొనసాగించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట గంగారం



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 08,(విజన్ ఆంధ్రా);విబి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగింది. ఈ పనులలో కడతారు సాకేర రెండు గ్రామాలకు కూలీలు పాల్గొన్నారు. ఈ పనులను సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట గంగారం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సర్కార్ తీసుకువచ్చిన వి బి గ్రామ్ జి చట్టం వ్యవసాయ కూలీలకు నష్టం చేసే చట్టం .ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. రోజుకు రెండుసార్లు కూలీల ఫోటోలు తీయాలనడం దీనివలన నెట్వర్క్ రాక అనేక గ్రామాలలో పనులు సరిగా జరగడం లేదు .ఉదయం పనిలో చేరినప్పుడు ఒక ఫోటో పని ముగించే టైంలో పని ప్రారంభించిన నాలుగు గంటల తర్వాత మరొక గ్రూప్ ఫోటో తీయాలని నిబంధనలు వ్యవసాయ కూలీలను పనులకు వెళ్ళనీయకుండా చేస్తున్నది. ఉపాధి హామీ పనులను దెబ్బతీయడం లోనే భాగంగా విబి గ్రామజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది .గ్రామీణ వ్యవసాయ కూలీలకు కొంత ఉపశమనం కలిగిస్తున్న ఉపాధి హామీ పథకం ఎన్డీఏ ప్రభుత్వ పాలన లో క్రమక్రమంగా నీరుగార్చి వెనక్కి తగ్గుతున్నది. సరియైన సమయంలో కూలీలకు కూలీ డబ్బులు చెల్లించకపోవడం, సిబ్బందికి సైతం మూడు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేయడం ,పనిచేసిన కూలీలకు సరియైన కూలీ లభించకపోవడం, ఉపాధి హామీ పనులకు కేటాయించిన బడ్జెట్లో ఏమాత్రం పెరుగుదల లేకపోవడం వలన క్రమంగా ఈ పనులు బంద్ చేసే దిశలో కొనసాగుతున్నవి. ఈ పనులు బంద్ చేయడంలో భాగమే కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ తీరు. 125 రోజులు కొత్త చట్టం ద్వారా పని కల్పిస్తామని చెప్పేటటువంటి ప్రభుత్వం ఆ విధంగా బడ్జెట్లో బడ్జెట్ కేటాయించలేదు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదు. రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు చెల్లించాల్సి ఉంటే ఈ వి బి గ్రాంజీ చట్టం ద్వారా 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి.కేంద్ర ప్రభుత్వం 60 శాతం చెల్లిస్తామని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించదు కావున ఉపాధి హామీ పనులు ఆగిపోతాయనడానికి నిదర్శనం. వ్యవసాయ కూలీలు విషయాలను గమనించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని కడ్తాల్ గ్రామ వ్యవసాయ కూలీలకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కడ్తాల్ ,సాకేర గ్రామ ఉపాధి కూలీలు మేకల లక్ష్మి, గంట విజయ ,హేమలత, రాజు తదితరులు పాల్గొన్నారు.
ఆభినందనలతో. బర్కుంట గంగారం జిల్లా ఉపాధ్యక్షులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

# “ఆత్మహత్య యత్నం నుంచి మహిళను రక్షించిన పోలీస్ అక్కలు (నారిశక్తి)”

### సమయస్ఫూర్తితో స్పందించిన పోలీస్ అక్కలను (నారిశక్తిని) ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 08,(విజన్ ఆంధ్రా); నిజామాబాద్‌కు చెందిన ఒక మహిళ తన భర్తతో జరిగిన కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురై ఇంటి నుండి వెళ్లిపోయింది. అనంతరం బాసర గోదావరి నదిలో ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించింది. ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు వెంటనే డయల్ 100కు సమాచారం అందించారు.
డయల్ 100 సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన పోలీస్ అక్క (నారిశక్తి) బృందం సంఘటనా స్థలానికి చేరుకుని, అప్రమత్తంగా వ్యవహరించి ఆ మహిళను ఆత్మహత్య కు పాల్పడకుండా ప్రాణాలను కాపాడారు. అనంతరం మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ...
సమయోచితంగా స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన పోలీస్ అక్కలను (నారిశక్తి) బృందాన్ని అభినందించారు. పోలీస్ అక్క (నారిశక్తి),మహిళల భద్రత కోసం మాత్రమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించిన పోలీస్ అక్కలు దీపిక,సుమేర లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# కలెక్టర్ చే రూరల్ తహశీల్ కార్యాలయం ప్రారంభోత్సవం



నిజామాబాద్, ఏప్రిల్ 08 :(విజన్ ఆంధ్ర)నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ లో నూతనంగా నెలకొల్పిన నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ప్రారంభోత్సవం చేశారు. కార్యాలయంలోని ఆయా విభాగాలను సందర్శించి
వసతులను పరిశీలించారు. సందర్శకుల కోసం అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు పూర్తి పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఇంచార్జి రూరల్ తహసీల్దార్ వినయ్ సాగర్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమణ్ రెడ్డి, శ్రీనివాస్ రావు, కోశాధికారి విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం క్షేత్రస్థాయిలో పనుల పురోగతి పరిశీలన



నిజామాబాద్, ఏప్రిల్ 08 :(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ రూరల్ ధర్పల్లి మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పుతున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ధర్పల్లిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆట పడకల స్థాయి నుండి 100 పడకలకు పెంచుతూ ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. అన్ని వసతులతో నూతన భవన నిర్మాణం కోసం రూ. 33.15 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి, ఇంకనూ చేపట్టాల్సి ఉన్న పెండింగ్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు మందకొడిగా కొనసాగుతుండడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఎంతమంది కార్మికులు రోజువారీగా పనుల్లో పాల్గొంటున్నారని ఆరా తీశారు. పనులను వేగంగా జరిపించాలని, వచ్చే సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయించాలని గడువు విధించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయితే పనులకు ఆటంకం కలిగే అవకాశాలు ఉన్నందున యుద్ధప్రతపదికన పనులు జరిగేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని అన్నారు. భవన నిర్మాణం పూర్తి చేయడంతో పాటు ఆసుపత్రికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనులలో నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని, పనితీరులో మార్పు కనిపించకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజారోగ్యంతో కూడుకుని ఉన్నందున ఏరియా ఆసుపత్రి నిర్మాణం పనులను వేగవంతంగా జరిపించాలని, అదే సమయంలో నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇసుక కొరత వంటి సాకులు చెప్పవద్దని, టీజీఎండీసీ ద్వారా అనుమతులు తీసుకుని నిర్మాణాలకు సరిపడా ఇసుక నిల్వలను సమకూర్చుకోవాలని సూచించారు. ఉదయం వేళలోనే ఇసుక రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి సమయాలలో ఇసుక వాహనాలు తిరుగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధాన రహదారి నుండి ఏరియా ఆసుపత్రి వరకు అప్రోచ్ రోడ్డును సైతం నిర్మించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ శాంత, టీజీఎంఐడీసీ ఏ.ఈ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.


# క్రమం తప్పకుండా చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టిహారం అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా..



నిజామాబాద్ ఏప్రిల్08:( విజన్ ఆంధ్ర ) అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గర్భిణీలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహారంలో ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నూతన యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. యాప్ లో పూర్తి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. అంగన్వాడీ టీచర్ల సౌకర్యార్థం ప్రభుత్వం స్మార్ట్ ఫోన్ లను అందజేయడంఅభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అంగన్వాడీ కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. గర్భిణీలు అంగన్వాడి కేంద్రాల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని పద్మ, సిడిపిఓ సౌందర్య, బిజెపి కార్పొరేటర్లు జ్యోతి మురళి, బంటు ప్రీతి ప్రవీణ్, ఇల్లెందుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర)జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్ లో కలెక్టర్ సంతకాలు చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల, గద్వాల తహసీల్దార్ హరికృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# అనారోగ్యంతో మరణించిన హోం గార్డు కుటుంబాన్ని పరామర్శించిన. ఎస్పీ



భూపాలపల్లి జిల్లా 08 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మరణించిన హోం రంజిత్ మృతదేహానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబం ఎదుర్కొంటున్న ఈ క్లిష్ట సమయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ తరపున ఆర్థిక సహాయం అందజేశారు.

# అత్యవసర వైద్య సేవల విభాగం వైద్యులకు త్వరితగతిన అందుబాటులోకి తేవాలి

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా, ఏప్రిల్ 08,(విజన్ ఆంధ్రా); జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలోని అత్యవసర వైద్య సేవల విభాగాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పట్టణంలోని జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం చివరిదశలో ఉన్న అత్యవసర వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఆసుపత్రి భవంతి నిర్మాణానికి సంబంధించి మ్యాపులను సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన వివరాలు, ఇంకా చేపట్టవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వివిధ విభాగాలను పరిశీలించారు. శస్త్ర చికిత్సల గదులు, డయాలసిస్ కేంద్రం, ఐ.సి.యు, గైనిక్ విభాగం, ఎలక్ట్రికల్ యూనిట్, ఫైర్ సేఫ్టీ విభాగాలు పరిశీలించారు. మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవల నిమిత్తం అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం సమీపంలోని యుడిఐడి (సదరం) కేంద్రం, డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ లు పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర వైద్య సేవల విభాగం, రక్త పరీక్షల గది, తదితర విభాగాలు పరిశీలించారు. అన్ని రకాల రిజిస్టర్లను చూశారు. బ్లడ్ బ్యాంక్ ను తనిఖీ చేసి, రికార్డు పరిశీలించారు. రికార్డుల్లో ఇంతకుముందు బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తం పొందిన వారికి ఫోన్ చేసి, వివరాలు సరిపోల్చారు. రికార్డులు, రసీదులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ తనిఖీలలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని గుల్జార్ మార్కెట్ ప్రాంతంలో గల బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స కొరకు రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, స్థానిక కౌన్సిలర్ తౌహిదుద్దీన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం అత్యంత సురక్షితం

## వనపర్తి ఎం.సి.హెచ్ వైద్యుల కృషి అమోఘం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : తల్లి పాలు మాత్రమే శిశువులకు అవసరమైన పోషకాలు అందించడంతో పాటు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని, కాబట్టి నవజాత శిశువులకు మొదటి రెండేళ్ల వరకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం నర్సింగాయిపల్లిలోని మదర్ & చైల్డ్ హాస్పిటల్(ఎం సీహెచ్)లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా "సురక్షిత మాతృత్వ దినోత్సవం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరై గర్భిణీలకు, తల్లులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అప్పుడే పుట్టిన శిశువులకు మొదటి ఆరు నెలలు నుంచి రెండేళ్ల వరకు పూర్తిగా తల్లి పాలను ఇవ్వాలని, అది శిశువు ఆరోగ్యానికి అత్యంత అవసరమని తెలిపారు. తల్లి పాలు శిశువుకు అవసరమైన పోషకాలు అందించడంతో పాటు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని చెప్పారు. బిడ్డకు తల్లిపాల ప్రాధాన్యత విషయంలో ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే గర్భధారణ సమయంలో మహిళలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రక్తహీనత ఉన్న గర్భిణీలు మంచి పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మహిళలు గర్భంతో ఉన్న సమయంలో కల్లు తాగడం వంటివి పూర్తిగా దూరం పెట్టాలన్నారు. ప్రసవానంతరం తల్లి మరియు శిశువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం సురక్షితం ప్రస్తుతం వనపర్తి లోని ఎం సి హెచ్ హాస్పిటల్ లో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, వాటిని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం ఎంతో సురక్షితమని సూచించారు. వనపర్తి లోని ఎం సి హెచ్ ఆస్పత్రిలోని డాక్టర్లు ఎంతో అంకితభావంతో నైపుణ్యంతో ప్రసవాలు చేస్తున్నారని ప్రశంసించారు. వనపర్తి ఎం సి హెచ్ లో నెలకు సగటున 450 నుంచి 490 సుఖ ప్రసవాలు చేస్తున్న సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. గత ఏడాది కాలంలో జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 5529 ప్రసవాలు జరిగాయని కలెక్టర్ వైద్యులను అభినందించారు. వాటిలో ఎక్కువ శాతం సాధారణ కాన్పులు ఉండటం సిబ్బంది అంకితభావానికి నిదర్శనం అని కొనియాడారు. ఇటీవల ప్రభుత్వ వైద్య కళాశాల ఫలితాల్లో కూడా రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందడం జరిగిందని ప్రశంసించారు.

న్యూట్రిషన్ కిట్ల అందజేత: ఈ సందర్భంగా కలెక్టర్ సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమానికి హాజరైన గర్భిణీలకు, బాలింతలకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. పోషకాహారం ద్వారానే తల్లికి బిడ్డకు ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపర్డెంట్ అరుణకుమారి, ఆర్ఎంవో రెడ్డి కుమారి, డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాసులు, గర్భిణీ స్త్రీల విభాగం నిపుణులు కిరణ్మయి, ఇతర వైద్యులు, వైద్య విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లైవ్లీ హుడ్ ఇన్ క్లూజివ్ ప్రోగ్రాంకు జిల్లా ఎంపిక

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర)కేంద్ర ప్రభుత్వ నీతి అయోగ్ ఆధ్వర్యంలో ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ నిర్వహించబడుతున్న గట్టు మండలంలో పేద ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తెలంగాణ లైవ్లీ హుడ్ ఇన్ క్లూజివ్ ప్రోగ్రాంకు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రోగ్రాంలో భాగంగా గట్టు మండలంలో అత్యంత వెనుకబడ్డ 15 గ్రామాలను ఎంపిక చేసి అక్కడ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లను నియమిస్తామన్నారు. ఈ సమన్వయకర్తలు ఆయా గ్రామాల్లో నిరుపేదలు ఎవరున్నారు, వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, తదితర విషయాలపై సర్వే చేస్తారన్నారు. ఆర్థికపరమైన సమస్యలు ఉంటే కూడా ఫైనాన్షియల్ ఇన్ క్లూజివ్ ద్వారా, ప్రభుత్వ పథకాల పరంగా అర్హత కలిగిన వారిని గుర్తించి ఆర్థికంగా చేయూతనివ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఎంపిక చేసిన ఆయా గ్రామాల్లోని ప్రతి 25 కుటుంబాలకు ప్రత్యేకంగా ఒక కోఆర్డినేటర్ ను కూడా నియమించి వారికి రెండేళ్లపాటు జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కోఆర్డినేటర్లు ఆయా కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడేందుకు విధులు నిర్వర్తిస్తారన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేసేందుకు మండల అధికారులను కూడా భాగస్వాములను చేసి ప్రణాళికతో ముందుకెళ్లనున్నట్లు తెలిపారు.సమన్వయకర్తలుగా ఆయా గ్రామాల్లోని మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు ఉంటారని లేదా కుటుంబ సభ్యురాలై ఉండాలని చెప్పారు. 22 నుంచి 40 ఏళ్ల మధ్యలో వయస్సు కలిగి ఉండాలని, కనీసం పదవ తరగతి ఉత్తీర్ణురాలై, గతంలో ఏవైనా ప్రభుత్వ శాఖల్లో రిసోర్స్ పర్సన్లు గా పనిచేసి, ప్రస్తుతం ఖాళీగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపికైన సమన్వయకర్తలు లబ్ధిదారులకు కేవలం సలహాలు మాత్రమే ఇవ్వడం కాక సంబంధిత అంశాలపై ప్రయోగపూర్వకంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మైక్రో ఫైనాన్స్, సేవింగ్స్, క్రెడిట్ నిర్వహణ, తదితర అంశాలపై కూడా అవగాహన కలిగించాల్సి ఉందన్నారు. అలాగే సమన్వయకర్తలు తమకు కేటాయించిన ప్రాంతంలో ఉండే ఆయా కుటుంబాల ఇండ్ల సందర్శనలను రికార్డ్ చేయడం, సమావేశాలు, చర్చ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.తెలంగాణ ఇన్ క్లూజివ్ ప్రోగ్రాంలో భాగంగా ఐదు ఏళ్ల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడమే కాక ఎంపిక చేసిన ఆయా కుటుంబాలకు ప్రతి ఏడాది ఆర్థికపరమైన ఎదుగుదలకు ఇన్సెంటివ్స్, లోన్స్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. పేద ప్రజల మౌలిక వసతులు, ఆర్థికపరమైన, సామాజిక అవసరాలు బాగుపడేందుకు ఈ కార్యక్రమం తో పాటు ప్రభుత్వ పథకాల పరంగా పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత నూతన పథకంతో గట్టు మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని, పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం తమ పూర్తి సహకారాన్ని అందిస్తుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 8,(విజన్ ఆంధ్ర) ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి రూ.91లక్షల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగుల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడాన్ని దృష్టిలో ఉంచుకొని మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ నిధులతో పాటు,ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన మౌలిక సదుపాయాలు,డాక్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మాన్యం చెల్క యు పిహెచ్ సి కి నూతన భవనాన్ని నిర్మించడమే కాకుండా,అవసరమైన మెడికల్ సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని,ఇంకా అవసరమైతే ఎక్కువ ఎక్విప్మెంట్ సమకూరుస్తామన్నారు.చుట్టుపక్కల ప్రజలు,పెద్దవారు గర్భిణీ స్త్రీలకు,మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనువుగా ఉంటుందని ఇక్కడే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తామని,పరీక్షలతో పాటు, అవసరమైతే ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రిఫర్ చేసే విధంగా వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.కార్పొరేటర్లు వివిధ రకాల జబ్బులతో బాధపడే ప్రజలను గుర్తించి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని చెప్పారు.నల్గొండ కార్పొరేషన్ అయినందున సిసి రోడ్లు, డ్రైనేజీ,తాగునీరు,మంచి వైద్య సదుపాయాలు అందించడం జరుగుతుందన్నారు.ప్రతీక్ ఫౌండేషన్,ఎల్వీ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మూడెకరాల స్థలంలో కంటి ఆసుపత్రిని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అనుకోకుండా పట్టణ పి హెచ్ సి లో మందులు అందుబాటులో లేకుంటే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక ప్రయివేట్ మెడికల్ షాపును గుర్తించి అవసరమైన అత్యవసర మందులు అందజేసే విధంగా అనుసంధానం చేయడం జరిగిందని,డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మందులు ఇవ్వడం జరుగుతుందని,ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.అవసరమైతే మాన్యం చెల్కపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అక్షయ ఫౌండేషన్ సహకారంతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఆహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లు,ఆశ వర్కర్లు బాగా పనిచేయాలని,పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు.

# వనపర్తిలో ఎస్సీ బాలికల హాస్టల్ భవనం ప్రారంభం

### రూ. 1.20 కోట్ల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మాణం

### ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని పీర్లగుట్టలో నూతనంగా ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించిన ఎస్సీ సంక్షేమ బాలికల హాస్టల్ భవనాన్ని మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి ప్రారంభించారు. వీరితో పాటు వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ హాస్టల్ భవనం ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించబడినట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మర్రికుంటలోని కేజీబీవీ పాఠశాలలో



అదనపు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు రూ. 80 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి ఎస్సీ సంక్షేమ హాస్టల్ విద్యార్థినులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరాలని సూచించారు. ఎంపీ మల్లు రవి స్వయంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉండి చదువుకున్నారని, అందుకే అయన సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు ప్రాధాన్యత ఇస్తూ నూతన భవన నిర్మాణానికి సహకరించరన్నారు. వనపర్తి లో ఇంత మంచి హాస్టల్ భవనాన్ని నిర్మించినందుకు ఎంపీ ని అభినందించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు సైతం ఎంపీ మల్లు రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ మల్లురవి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మునిసిపల్ ఛైర్పర్సన్ మాధవి, వైస్ ఛైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ విద్యానగర్ లోఅక్రమంగా రేషన్ బియ్యం తరలింపు, 96 బస్తాల పిడిఎస్ బియ్యంపట్టివేత





మల్కాజిగిరి, ఏప్రిల్ 8, (విజన్ ఆంధ్ర): రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా ఎస్ ఓటి , నేరేడ్ మెట్ పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. పోలీసులు కథనం ప్రకారం.. తుర్కపల్లి నాగాయన్‌పల్లి తండాకు చెందిన బానోతు ఈశ్వర్ (23), బానోతు కవిత (57), మరో మైనర్ బాలుడుతో కలిసి బుధవారం ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో నేరేడ్ మెట్ పోలీసు స్టేషన్ పరిధిలోని న్యూ విద్యానగర్ అశోక్ లేలాండ్ వద్ద నిందితులు, తమ గూడ్స్ ఆటోలో 96 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా వాహనాలు తనిఖీలో భాగంగా ఎస్ఓటీ, నేరేడ్మెట్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

# వీధి కుక్కలను చంపినట్లైతే చట్ట ప్రకారం శిక్షార్హులు

### పశు వైద్య,సంవర్ధక అధికారి డా.జీ.వి.రమేష్

నల్లగొండ ఉమ్మడి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 8,(విజన్ ఆంధ్ర)జిల్లాలో కొన్ని ప్రాంతాలలో వీధి కుక్కలను అమానవీయంగా హింసిస్తున్నట్లు వాటిని చంపుతున్నట్లు సమాచారం వచ్చిందని,చట్టాన్ని అతిక్రమించి నేరం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని పశు వైద్య,పశు సంవర్ధక అధికారి డా.జీ.వి.రమేష్ చెప్పారు.ఈ సందర్భంగా మీడియాకు ఆయన స్పష్టం చేశారు.వీధి కుక్కలను చంపినట్లైతే జంతు సంరక్షణ చట్టాలు1960 ప్రకారంసెక్షన్11(1)(శ్రీ) అనవసరమైన క్రూరత్వాన్ని ఉపయోగించి,ఏ జంతువునైనా (వీధి కుక్కలతో సహా) వికృతం చేయడం లేదా చంపడాన్ని నిషేధిస్తుందని ఆయన పేర్కొన్నారు.సెక్షన్ 11(1)(ఱ) ఆకలి లేదా దాహం కారణంగా బాధపడే అవకాశం ఉన్న పరిస్థితులలో ఏదైనా జంతువును వదిలివేయడాన్ని నిషేధిస్తుందన్నారు.జంతు జనన నియంత్రణ (ఏబిసి) నియమాలు,2023 పిసి ఏ చట్టం ద్వారా నిర్దేశించబడిన ఈ నియమాల ప్రకారం వీధి కుక్కలను చంపడం లేదా "వేరే ప్రదేశానికి తరలించడం" చట్టవిరుద్ధం అన్నారు.వాటికి తప్పనిసరిగా సంతాన నిరోధక శస్త్రచికిత్స చేసి,టీకాలు వేసి,వాటి అసలు ప్రదేశానికి తిరిగి పంపాలని తెలియజేశారు.పిసి ఏ చట్టంతో పాటు,ఈ హత్యలు భారత శిక్షా స్మృతి (బి.ఎన్.ఎస్)లోని సెక్షన్ 325 పరిధిలోకి వస్తాయని,ఈ సెక్షన్ల ప్రకారం కుక్కలను చంపడం, విషం పెట్టడం లేదా గాయపరచడం అనేవి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించదగిన శిక్షార్హమైన నేరం అన్నారు.ఎవరు కూడా చట్టాన్ని అతిక్రమించవద్దని ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడినట్లైతే వెంటనే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి,జిల్లా పశువైద్యాధికారికి సమీప పోలీస్ స్టేషన్లో తెలియజేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.దీనిపై విస్తృత అవగాహన కల్పించాలని గ్రామపంచాయతీలకు,జిల్లా పంచాయతీ అధికారిని కోరా మన్నారు.ప్రజలందరూ జంతువులు,కుక్కల ఎడల ప్రేమ,దయ,కరుణతో ఉండాలని వాటిని హింసించకూడదని పేర్కొన్నారు.

# పంట మార్పిడితోనే రైతులకు మేలు

- –జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- –లాభదాయకమైన పామాయిల్
- –సాగుపై రైతులు దృష్టి సారించాలి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : రైతులకు దీర్ఘకాలంగా లాభాలను ఆర్జించిపెట్టే పామాయిల్ సాగుపై అవగాహన కల్పించి జిల్లాలో పామాయిల్ సాగు పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో ఈ సంవత్సరం పామాయి సాగు లక్ష్యం 3 వేల ఎకరాలు సాధించే విధంగా రైతులకు ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరంలో ఆయిల్ మిల్ కంపెనీ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఒకసారి సాగు చేస్తే రైతులకు దీర్ఘ కాలం 30-40 సంవత్సరాల వరకు లాభాలను ఆర్జించిపెట్టే పామాయిల్ సాగు వైపు రైతులను మళ్లించాలన్నారు. ఇందుకు ఒక్కో వ్యవసాయ విస్తీర్ణాధికారుకి 20 మంది రైతులను ప్రోత్సహించే విధంగా లక్ష్యాలను నిర్దేశించారు. ఉద్యాన శాఖ అధికారులకు ఒక్కొక్కరికి వంద మంది రైతులు పామాయిల్ సాగు చేసే విధంగా చూసేందుకు లక్ష్యాలను నిర్దేశించారు. సబ్సిడీ పై పామాయిల్ మొక్కలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని, ప్రియునిక్ కంపెనీ వారితో సమన్వయం చేసుకొని అన్ని రైతు వేదికల్లో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారి విజయ్ భాస్కర్, వ్యవసాయ అధికారి ఆంజనేయులు, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, కో ఆపరేటివ్ అధికారి బి. రాణి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### మూడు గ్రామాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

### – లబ్ధిదారులకు బట్టల పంపిణీ


### వీర్లపల్లి శంకర్ తోనే అభివృద్ధి సాధ్యం: సర్పంచ్ చందునాయక్



రంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర):నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మండల పరిధిలోని భీమారం, ఉప్పరిగడ్డ, చించొడ్ గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా సుమారు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిగ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు కీలక పనులను ప్రారంభించారు. భీమారం, ఉప్పరిగడ్డ, గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అదేవిధంగా చించొడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంతకుముందు చించొడ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అదనపు గదుల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సొంతింటి లబ్ధిదారుల ఇంట సంబరాలు భీమారం, చించోడు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు ఈరోజు సామూహిక గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, వారికి నూతన వస్త్రాలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు.

పేదవాడి సొంతింటి కల నెరవేరుతుంటే చూడటం ఎంతో సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ఉప్పరిగడ్డలో జనసంద్రం – సర్పంచ్ ప్రశంసలుఉప్పరిగడ్డ గ్రామంలో సర్పంచ్ చందునాయక్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు అయ్యవారిపల్లి, మక్త, జయరాం తండా గ్రామాల నుండి ప్రజలు, మహిళలు, యువకులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సర్పంచ్ చందునాయక్ మాట్లాడుతూ.. "వీర్లపల్లి శంకర్ అన్న నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపిస్తున్న చొరవ అభినందనీయమన్నారు. ఆయనతోనే మన గ్రామాల అభివృద్ధి సాధ్యం" అని స్పష్టం చేశారు. ముఖ్యంగా తమ గ్రామానికి ఎమ్మెల్యే 30 లక్షల సిసి రోడ్లు నిర్మాణాల పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి మరో 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

అదేవిధంగా గ్రామంలో 18 ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, మరో 20 ఇల్లు మంజూరు చేయడానికి ఎమ్మెల్యే హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, తద్వారా పేద ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే మన నియోజకవర్గానికి ఉండడం అభినందనీయమన్నారు. ఈ పర్యటనలో ఫరక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అయ్యవారిపల్లి గోపాల్ నాయక్, చించోడు సర్పంచ్ శ్రీనివాస్, చౌలపల్లి సర్పంచ్ జంగయ్య, ఉప్పరిగడ్డ డిప్యూటీ సర్పంచ్ శ్రీలత తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ గజేంద్ర నాయక్, బి తిరుపతయ్య, భోజ్య నాయక్, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్
నిర్వహణ విభాగం: రాజేంద్రనగర్ సర్కిల్,
సంఖ్య: 01/26-27 టెండర్ ప్రకటన
కింది పనుల కోసం అర్హులైన బిడ్డర్ల నుండి 'ఓపెన్ టెండర్ల' ద్వారా బిడ్లు ఆహ్వానించబడుతున్నాయి:
1) పహాడీషరీఫ్ సెక్షన్‌లోని బండ్లగూడ గ్రామంలో 2BHK గృహాలకు విద్యుత్ సరఫరా (E/s) పనులు
2) బాలాపూర్ సెక్షన్‌లో 11KV విద్యుత్ స్తంభాల మార్పిడి (Shifting) పనులు.
పై పనులకు సంబంధించి – (టెండర్ పత్రాల విక్రయం: 10.04.2026 నుండి 20.04.2026 వరకు; బిడ్ల సమర్పణకు చివరి తేదీ: 21.04.2026 మధ్యాహ్నం 3:00 గంటల వరకు; బిడ్ల ప్రారంభం: 21.04.2026 సాయంత్రం 4:00 గంటలకు) మరిన్ని వివరాల కోసం దయచేసి ఈ వెబ్‌సైట్‌లను సందర్శించండి: www.tgsoutherpower.com మరియు www.eprocurement.gov.in
ఫోన్ నం: 040-23431232 - సెల్ నం: 8712470038
Sd/ SE/OP/RJNR
రేతిబౌలి, నానల్ నగర్ క్రాస్ రోడ్, హైదరాబాద్-28
DIPR RO NO.358-PP/CL/ADVT/1/2026-27 DT: 08-04-2026

## నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో ఏప్రిల్ -08 (విజన్ ఆంధ్ర)పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,లి పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# చూపించేది రంగుల ప్రపంచం ముసుగులో ఆడంబరం

**అనుభవించేది అంతా విషాదం"**
**ప్రజా వ్యతిరేక చర్యలతో టీవీలో పబ్బం గడుపుతే నిజజీవితంలో కుట్రలు, కుతంత్రాలు, హత్యలు, అరాచకాలు, దోపిడీల, దుర్మార్గంలో సమాజ పోకడ**

ములుగు ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర ప్రతినిధి); అనేక అకృత్యాలకు అరాచకాలకు అవకాశమిస్తున్న టీవీలలో ప్రసారమవుతున్నటువంటి కార్యక్రమాలు, ముద్దులు ప్రేమకు లేని హద్దులు, అంగాంగ వేషధారణ, లేనిపోని అనుభూతులకు ఆజ్యం పోస్తుంటే అక్రమార్కుల మనసులలో చెడు మూలా లకు భీజం పడుతుంటే ఇదేదో సమాజాన్ని ఉద్ధరించే కార్యక్రమం అన్నట్టు గా టీవీ ప్రసారాల నిర్వాహకులు, కార్యక్రమాల దర్శకులు, హాజరైనటువంటి ఆడంబరాలకు నిలయమైన వర్గాలు రంగు రంగుల ఫో కసింగులతో మిర్మెట్లు గోలిపే కాంతుల మధ్యన విరాజిల్లుతుంటే అక్కడ జరిగే అసహ్యించుకునే సన్నివేశానికి కూడా అందరూ చప్పట్లు కొడుతున్నారు అంటే ఈ రంగుల ప్రపంచం సమాజానికి ఏం సందేశం ఇస్తున్నట్లు? " ఇప్పటికే సమాజం నిండా అనేక అకృత్యాలు అడుగడుగునా చోటు చేసుకుంటుంటే రాత్రి పగలు తెలియని పరిస్థితుల్లో స్త్రీల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా విగత జీవులై అసభ్యకర ఆవేదన పూరిత సన్నివేశంలో శవాల గు ట్టలను చూడవలసి రావడం బాధాకరం. కుటుంబ కలహాలు, హింస, ఏకపక్ష ధోరణి, హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యం. దీనికి ప్రస్తుతం టీవీలలో ప్రసారమవు తున్నటువంటి కార్యక్రమాలు, సీరియళ్లు, కొన్ని అసభ్యకర చిత్రాలు, తాత్కాలిక సుఖాలకు డబ్బుకు అమ్ముడుపోయినటువంటి కొంతమంది కుట్రపూరిత స్వార్థపూరిత ఆలోచనల కారణంగా చోటు చేసుకుంటున్నటువంటి ఉదంతాలు మన సభ్య సమాజానికి తలవంపులు అవుతున్నాయి. కాగా ప్రసార మాధ్యమాలు, టీవీలు, పత్రికలు, సెల్ఫోన్ వ్యవస్థ అమానవీయ సన్నివేశాలకు ఆస్కారం లేకుండా నైతిక విలువలకు భద్రతా భరోసా కు తోడ్పడే సన్నివేశాలను చూపించడం ద్వారా స్త్రీలల్లో పురుషుల్లో పసిపిల్లల్లో ఆత్మ ధైర్యాన్ని నింపాల్సిన అవసరం ఉంది .టీవీ తెరమీద చూపించే కార్యక్రమాలలో నిర్వాహకులు, పాల్గొంటున్న వాళ్లు మామూలు తెలియని వాళ్ళు ఏమి కాదు. ఆడంబరాల ముసుగులో కొనసాగుతున్నటువంటి ఈ కార్యక్రమాల యొక్క వికృత పరిణామాలను ఆలోచిశీ చకపోవడం, ప్రభుత్వాలు ఇలాంటి కార్యక్రమాలను పరిశీలించకుండా అనుమతించడం, కొన్ని సినిమాలకు సర్టిఫికెట్ జారీ చేసే సమయంలో నిబంధనలు పాటించకపోవడం, టీవీ ప్రసార కార్యక్రమాల పైన ఎలాంటి అదుపు లేకపోవడం వలన విచ్చలవిడి అసభ్య సన్నివేశాలకు ఆస్కారం కలుగుతున్నది. తద్వారా నిజ జీవితంలో క్లబ్బులు పబ్బులు ఈవెంట్లు, మద్యపానం ధూమపానం లాంటి సామాజిక రుగ్మతలు కూడా ఇలాంటి కార్యక్రమాలకు తోడు కావడం వలన ప్రజలలో ధైర్యం పెరిగి యువత పక్కదారి పట్టే అవకాశం ఎక్కువగా ఉంది. ఆ క్రమంలోనే అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి. వృద్ధులు పసిపాపలు అనే తేడా లేకుండా అఘాయిత్యాలకు బలవుతున్నారు. సంఘటన జరిగిన తర్వాత అయ్యో అని ఆడిపోసుకోవడం, విచారణ పేరుతో కాలయాపన చేయడం, నివేదికల పేరుతో నెలలు గడపడం, ప్రత్యేక చట్టం పేరుతో సంవత్సరాలు నింపి కేసును పక్కదారి పట్టించే ప్రయత్నాలు మన భారతదేశంలో ఎక్కువగా జరుగుతున్నాయి. కలకత్తా పట్టణంలో నడిబొడ్డులో ఉన్నటువంటి ఒక ఉన్నత ప్రభుత్వ దవాఖానాలోనే మహిళా డాక్టర్కు రక్షణ లేకపోవడం సిగ్గుచేటు కాదా? ఈ సంఘటనకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది? వైద్యశాలలో ఉన్నటువంటి రక్షణ కవచాలు ఏమిటి? ఈ సంఘటన వెనుక ప్రభావితం చేసినటువంటి ఆలోచనలు నమ్మకాలు చిత్రాలు లేవంటారా?

నిజజీవితంపై భా రి దుష్ప్రభావం-మౌనంగా ప్రభుత్వాలు-ప్రేక్షక పాత్రలో మహిళా సంఘాలు- చోద్యం చూస్తున్న యువత : మనము ఒక తల్లికి పుట్టిన వాళ్ళమే, చెల్లి అక్క ఉన్న వాళ్లమే., వావి వరుసలు తెలిసిన వాళ్ళమే, తప్పు చేస్తే తప్పటడుగు వేస్తే భారీ శిక్ష అనుభవించాల్సింది ఉంటుందని ఊహించిన వాళ్లమే. అయితే చట్టాలు ఏమీ చేయలేవని, ఆధిపత్య వర్గాలకు చెందిన వాళ్లను చట్టాలు చుట్టాలుగా చూసుకుంటాయని, చట్టం ముసుగులో అధికార యంత్రాంగం తో సంబంధాలు కలవారిని కాపాడే ప్రయత్నాలు కొనసాగడం కూడా పే ద, మధ్యతరగతి, సామాన్య, అట్టడుగు వర్గాల మీద జరుగుతున్న దాడులను ఆపలేకపోవడానికి కారణాలవుతున్నాయి .ఈ సంఘటనలకు సంబంధించిన మూలాలను ప్రభుత్వాలు గ్రహించడం లేదు, వాటి పరిణామాలను అర్థం చేసుకోవడం లేదు,. " సినిమా టీవీ సెల్ఫోన్ వ్యవస్థలకు ఉన్నటువంటి అపరిమిత అధికారాలు, స్త్రీ ని పూర్తిగా నగ్నంగా చూపించే అమానవీయ సన్నివేశాలు, అందుకు ఆకర్షితులై తప్పులు చేయడానికి వెనుకాడనటువంటి యువత, అలాంటి సందర్భంలో కూడా నేరస్తులకి మద్దతిచ్చినటువంటి బలగాలు కారణాలు ఏవైతే నేమి నిజజీవితంలో అడుగడుగునా జరుగున్నటువంటి అపశృతులు. అనుమతులు లేని అమానవీర దృశ్యాలు, కఠినమైన శిక్షలకు నోచుకోని చట్టాలు, తన దాక వస్తే కదా అని నిర్లక్ష్యం, తాత్కాలిక సుఖాల కోసం మరిగినటువంటి మానవ మృగాలు ఒకవైపు గుంట నక్కల్లా వేచి ఉంటే వీరికి ఆజ్యం పోసి ప్రేరణ కల్పించి రెచ్చగొట్టే సన్నివేశాలు నృత్యాలకు నానా రకాల భంగిమలకు జీవం పోస్తున్నటువంటి ప్రసార మాధ్యమాల యంత్రాంగం తమ సామాజిక బాధ్యతలను విస్మరించడం వల్లనే ప్రత్యక్షంగా చూపిస్తూ పరోక్షంగా రెచ్చగొడుతూ తెరమీద రంగురంగుల ప్రపంచాన్ని రెచ్చగొట్టడం నిజంగా నేరం. అంతే కాదు కఠిన శిక్షలు విధించి అలాంటి తప్పుల పైన ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతో ఉంది. ప్రభుత్వాలు చూసి చూడనట్టు వ్యవహ రి స్తున్నాయి. మహిళా సంఘాలు ఈ అన్యాయమైనటువంటి వ్యవస్థ మీద అంతగా ప్రతిస్పందించిన దాఖలాలు కనిపించడం లేదు. ఇక పురుషులు యువత అవకాశం కోసం వేచి చూసే మానవ మృగాలు విశాల మానవీయ హృదయాన్ని ఏనాడో మరిచిపోయిన సందర్భంలో ఈదుర్వ్యవస్థను నిగ్గదీసి, నిలదీసి, ఉక్కు పాదం మోపే వాళ్లు ఎవరు ? సమాజానికి అనర్థం కలిగించే మద్యపానం, ధూమపానం, బాణసంచా, వివిధ భంగిమలు, రెచ్చగొట్టే మాటలు చర్యలు యధాతంగా కొనసాగినంత కాలం సమాజంలో మార్పులు తీసుకురావడం కష్టం. ఒకవైపు కఠిన చట్టాలు అమలు చేస్తూనే మరొకవైపు రెచ్చగొట్టే సన్నివేశాలు సంఘటనలు మీడియా ప్రభుత్వ ఆమోదిత కార్యక్రమాలను,అసభ్య సంభాషణలు, అంగాంగప్రదర్శనలను పూర్తిగా నిషేధించినప్పుడు, సౌందర్యం వ్యక్తిగతమని గుర్తించినపుడు మాత్రమేసాధ్యం. శ్రమైక జీవన సౌందర్యాన్ని ఆరాధించినప్పుడు, మానవీయ విలువలను క్షేత్రస్థాయి నుండి పెంపొందించడానికి ప్రయత్నించినప్పుడు సంఘంలో కొంతవరకైనా మంచిని చూడగలం. సమాజంలో, విద్యావ్యవస్థలో బలమైన పునాదులతో ఆ మంచి ఏదో మనతోనే ప్రారంభిశీ చి నయవంచకులకు నడి బజార్లో శిక్షలు పడేలా చూద్దాం

**.( ఈ వ్యాసకర్త సామాజిక రాజకీయ విశ్లేషకుడు అరసం రాష్ట్ర కమిటీ సభ్యులు హుస్నాబాద్ జిల్లా సిద్దిపేట తెలంగాణ**

# ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి

## ఆరోగ్యంగా ఉంటేనే విధులు సక్రమంగా నిర్వర్తిస్తారు. ఉచిత మెగా శిబిరంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య.

నిజామాబాద్ ఏప్రిల్ 8(విజన్ ఆంధ్ర)ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వర్తిస్తారని సీపీ ఉద్బోధించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్, ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ను ( మహిళలకు క్యాన్సర్ సంబంధించిన) బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది 24/7 విధి నిర్వహణలో తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు ఎల్లప్పుడూ తీసుకోవాలని అందుకోసం డాక్టర్ ల సూచనలు , సలహాలు పాటించాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం గురించి వివరించారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడం ద్వారా చికిత్స సులభం అవుతుందని ప్రతి ఒక్కరూ నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యం బాగున్నప్పుడే విధి నిర్వహణకు తమ శరీరం సహకరిస్తుందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సిబ్బంది ఎల్లప్పుడూ మందులు వాడే బదులు ముందస్తు జాగ్రత్తలు పాటించినట్లయితే ఆరోగ్యానికి ఎలాంటి హాని



కలగకుండా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో లభ్యమవుతున్నటువంటి ఫ్రూట్స్ వివిధ రకాల ఫ్రూట్స్ నుండి అన్ని రకాల జాగ్రతలు తీసుకొని వాటిని వాడాలని తెలిపారు. మన శరీరమునకు ఏ ఆహారం తింటే జీర్ణం అవుతుందో అదే ఆహారాన్ని తీసుకోవాలని అంతేకానీ జీర్ణం కానీ ఆహారము తీసుకొని బాధపడకూడదని అన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని , ప్రతి ఆరు నెలలకు ఒకసారి సిబ్బంది తమ ఆరోగ్యాన్ని సంబంధిత డాక్టర్లకు చూయించుకోవాలని , డాక్టర్ల సూచనలు సలహాలు తప్పనిసరి పాటించాలని కోరారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఇలాంటి క్యాంపు నిర్వహించడం ఎంతో శోభదాయకమని భవిష్యత్తులో ఇలాంటి క్యాంపులు ఇంకా అనేక నిర్వహించాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. అనంతరం పోలీస్ కమిషనర్ క్యాంప్ ను ప్రారంభించారు. క్యాంపుకు హాజరైన మహిళా పోలీస్ సిబ్బందికి ఉచితముగా వైద్యం అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందికి ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ వైద్య విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. క్యాన్సర్ లక్షణాలు నివారణ చర్యలు, తగిన జాగ్రత్తలపై సమగ్ర సమాచారం సంబంధిత డాక్టర్ల ద్వారా అందించబడింది. ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్ , సర్వికల్ క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. 30 సంవత్సరాల పై బడిన మహిళలు 03 సంవత్సరాలకు ఒక సారి పంప్స్మీర్ పరీక్ష 40 సంవత్సరాలు పై బడిన మహిళలు 02 సంవత్సరాలకు ఒక సారి మామోగ్రఫీ పరీక్ష చేయించుకోవాలనీ సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి , అదనపు డి.సి.పి (సి.ఏ.ఆర్) కె. రాంచందర్ రావ్ , పోలీస్ యూనిట్ డాక్టర్ సరళ , డాక్టర్ జి.అమర్ దీపిక (మెడికల్ డైరెక్టర్ ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్) , డాక్టర్ పి.అరవింద్ (రేడియేషన్ ఒంకలోజిస్ట్) , డాక్టర్ శైలజ (గైనకాలజిస్ట్) , డాక్టర్ రితిక (డి.ఎమ్.ఓ ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్), డాక్టర్ రవీంద్రనాథ్ సూరి (సీనియర్ డాక్టర్ ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ ) , మధు (స్క్రీనింగ్ క్యాంపు కోఆర్డినేటర్) , నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది , పోలీస్ కార్యాలయం రేంజ్ కార్యాలయం మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ చంద్రమౌళి

గద్వాల ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర) యాసంగి 2025-26లో రైతులు పండించిన మొక్కజొన్న పంటలను కొనుగోలు చేసేందుకు రెండు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ చంద్రమౌళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ, శాంతినగర్ సొసైటీలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గద్వాల మార్కెట్ యార్డ్ పరిధిలో కూడా మొక్కజొన్న కేంద్రాలు తెరవడం జరుగుతుందని, రైతులు మొక్కజొన్నలను దళారులకు అమ్మి నష్టపోకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కేంద్రాలలో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలన్నారు

# ప్రభుత్వ విత్తనాలే విక్రయించాలి

### విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి




నిజామాబాద్ ఏప్రిల్08:( విజన్ ఆంధ్ర)జిల్లాలో రాబోయే వానకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు విత్తన కొరత లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో విత్తన డీలర్లు, సహకార సంఘాల సీఈఓలు, ఎఫ్‌పీఓలు, ఏఆర్‌ఎస్‌కే ప్రతినిధులతో భారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విత్తన సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల వద్దే ఉత్పత్తి.. పరీక్షల తర్వాతే పంపిణీ:తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ పనితీరును వివరిస్తూ.. మన రైతులు పండించిన విత్తనాలనే సేకరించి, వాటిని అధునాతన ల్యాబ్‌లలో పరీక్షించి, నాణ్యత నిర్ధారణ అయిన తర్వాతే తిరిగి రైతులకు సాగు కోసం అందిస్తున్నట్లు ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీలకు దీటుగా ప్రభుత్వ విత్తనాల నాణ్యత ఉంటుందని అన్వేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. అందుబాటులో మేలైన రకాలు..ప్రస్తుత సీజన్‌కు అవసరమైన వరి విత్తనాలు సమృద్ధిగా ఉన్నాయని అన్వేష్ రెడ్డి వెల్లడించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్నారకల్లో ప్రధానంగా బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 రకాలు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. దొడ్డు రకాలక విషయానికి వస్తే కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 రకాలను నిల్వ ఉంచినట్లు తెలిపారు. వీటితో పాటు భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుమును రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డీలర్లు ఎట్టి పరిస్థితులో సంస్థ విత్తనాలు అమ్మల్సిందే సహకార సంఘాలు, ఏఆర్‌ఎస్‌కే కేంద్రాల తీరుపై చైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. కేవలం రాయితీపై ఇచ్చే విత్తనాల విక్రయానికే పరిమితం కాకుండా, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల విత్తనాలను విక్రయించాలని ఆదేశించారు. లైసెన్స్ ఉన్న ప్రతి డీలర్ తప్పనిసరిగా, ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను తన దుకాణంలో ఉంచాలని, రైతులకు వాటిని ప్రోత్సహించాలని, స్పష్టం చేశారు. జిల్లాలో సాగు అంచనాలను చైర్మన్ ఈ సందర్భంగా వివరించారు. సాగు విస్తీర్ణం.. సుమారు 4.5 లక్షల ఎకరాలు (వరి). విత్తన అవసరం: 1.2 లక్షల క్వింటాళ్లు. ప్రభుత్వ లక్ష్యం కనీసం 50 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను సర్కారు ద్వారా సరఫరా చేయడం. డీలర్లు, రైతుల హక్కుల పరిరక్షణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నూతన విత్తన చట్టం గురించి అన్వేష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా రక్షణ కల్పించడంతో పాటు, నిజాయితీగా వ్యాపారం చేసే డీలర్ల హక్కులను కూడా ఈ చట్టం కాపాడుతుంది అని ఆయన వివరించారు. అందరూ సమన్వయంతో, పనిచేసి వానకాలాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి , జిల్లా సహకార అధికారి , విత్తనాభివృద్ధి సంస్థ ఉన్నతాధికారులు, వివిధ మండలాల నుంచి వచ్చిన డీలర్లు, ఎఫ్‌పీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారీపై కొయ్యూరు పోలీసుల మెరుపు దాడి



భూపాలపల్లి జిల్లా 08 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర) జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపిఎస్ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం కొయ్యూరు పోలీస్‌లు అక్రమ గుడుంబా తయారీపై ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా మల్హార్ మండలం కొండంపేట గ్రామానికి చెందిన కొరకాని సమ్మయ్య (40) అక్రమంగా గుడుంబా తయారు చేస్తుండగా పట్టుబడ్డాడు. అతని వద్ద నుండి 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, సుమారు 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన చీర్ల రాజేశ్వరి (50) గుడుంబా తయారు చేస్తుండగా పట్టుబడింది. ఆమె వద్ద నుండి 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, సుమారు 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ గుడుంబా తయారీ మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. కొయ్యూరు ఎస్‌ఐ నరేష్ మాట్లాడుతూ, ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## సురక్షిత మాతృత్వంతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యం

**-టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**
**-తల్లిశిశు ఆరోగ్య పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో ( ఏప్రిల్ 08)సురక్షిత మాతృత్వంతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో "సేఫ్ మదర్ డే" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు ఏఎన్‌సీ చెకప్‌లు మాతృ మరణాల రేటు తగ్గించడం సి-సెక్షన్, హై రిస్క్ గర్భధారణలు, అత్యవసర పరిస్థితులు, పీసీపీఎన్‌డీటీ చట్టం వంటి అంశాలపై డాక్టర్లకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, తల్లి ▪ బిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల వైద్య సదుపాయాలను అందిస్తున్నదన్నారు. గర్భధారణ ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున మైనర్ బాలికల వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, సురక్షిత ప్రసవాలు మరియు తల్లి ▪ శిశు ఆరోగ్య పరిరక్షణకు వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భధారణ సమయంలో సమయానుకూల వైద్య పరీక్షలు, టీకాలు, పోషకాహారం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యాన్ని కాపాడవచ్చున్నారు. సమగ్ర ప్రణాళికతో పనిచేసి మాతృ మరణాల రేటును (మ్యాటర్నల్ మోరటాలిటీ ) జీరోకు తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు. కొత్తగా తల్లులైన మహిళలకు అవసరమైన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఆసుపత్రి స్థాయిలో ఆశా, ఏఎన్ఎంల ద్వారా మండల సమాఖ్య మహిళలకు తల్లి ▪ బిడ్డల సురక్షితంపై వర్క్‌షాప్‌లు నిర్వహించి గర్భిణులకు సమగ్ర సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణ, సురక్షిత ప్రసవాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేఫ్ మదర్ హుడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వసంత్ రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. మురళీకృష్ణ, డీసీహెచ్‌ఎస్ డా. కవిత, ప్రోగ్రాం అధికారులు డా.నాగనిర్మల, డా . శశాంక్ , డాక్టర్లు, మెడికల్ ఆఫీసర్లు, గర్భిణీలు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కు బీసీ సంఘాల సంఘీభావం

కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్ 08..శాతవాహన వైస్ ఛాన్సలర్ పై బురద చల్లడం మానుకోవాలని బీసీ సంఘాల నేతలు హెచ్చరించారుఈరోజు శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ కు మద్దతుగా దురుద్దేశం తో చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని అన్ని బిసి సంఘల నేతలు శాతవాహన యూనివర్సిటీ గేటు ముందు సంఘీభావం తెలిపారు,యూనివర్సిటీ పనితీరు కు మెరుగైన చర్యలు చేపడుతున్న విసి ని కొంతమంది కావాలని అడ్డు తగులుతున్నరని విమర్శించారు. ప్రభుత్వ జీతా భత్యం పొందుతూ పనిచేయ కుండా కొంతమంది రాజకీయాలు చేస్తూ యూనివర్సిటీ పరువు తీస్తున్నారని విమర్శించారు. బిసి వర్గాలు వున్నత పదవుల లో వుంటే తట్టుకోలేక అక్కసు వెళ్లగక్కు తూన్నా రని ఆరోపించారు. విద్యార్థుల ప్రగతి కోసం పనిచేస్తున్న విసీని పనిగట్టుకొని



వెనక్కే లాగే కుట్రలు మానుకోవాలని హెచ్చరించారు. బిసి వర్గాల మీద అనవసర ఆరోపణలు, బురద చల్లడం మానుకోవాలని సూచించారు. బిసి ఉద్యోగుల కు మంచి పేరు వస్తే తట్టుకోలేక ఒక వర్గం పేరు చెప్పుకొని కొంత మంది బిసి ల మనో స్థైర్యం దెబ్బ తీయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం , బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బొల్లం లింగమూర్తి , బీసీ సంక్షేమ సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, బీసీ యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ , మాదాసు సంజీవ్ , పట్టణ అధ్యక్షులు హనుమాన్ల నితిన్ , బీసీ కొత్తపల్లి మండల ప్రధాన కార్యదర్శి కుంట చంద్రయ్య , గరిగ కోటేశ్వర్ , లింగంపల్లి శ్రీనివాస్, వంగల రవి గోపాల్ , పొన్నాల తిరుపతి , కల్వ మధుబాబు , కే సతీష్ తోపాటు అన్ని బీసీ సంఘాల అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# 'సేఫ్ మదర్స్ డే' ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -౨౨




భూపాలపల్లి జిల్లా 08 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమంలో మూడవ రోజు "సేఫ్ మదర్ డే" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. సేఫ్ మదర్ డే కార్యక్రమం ద్వారా గర్భధారణకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించు కోవాల్సిన వైద్య పరీక్షలపై అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు. గర్భధారణ తర్వాత ప్రతి గర్భిణీకి సమయానికి వైద్య సేవలు అందించడం, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం, పుట్టిన శిశువుకు తల్లిపాలు అందించడం ద్వారా తల్లి-బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే దిశగా వెంటిలేటర్లు, సీటీ స్కాన్ యంత్రాలు ఏర్పాటు చేశామని, త్వరలోనే ఎంఆర్ఐ యంత్రాన్ని కూడా ప్రారంభించనున్నామని వెల్లడించారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుండి కూడా ప్రజలు వైద్యసేవలకు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, దాంతో ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. వివాహానికి ముందు, తర్వాత, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన వైద్య పరీక్షలపై అవగాహన కల్పించడం సేఫ్ మదర్ డే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్య శాఖ అధికారి మధుసూదన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేంద్ర ప్రసాద్, అప్ప కిషన్, కౌన్సిలర్లు, వైద్యులు, బాలింతలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కొత్తగూడెంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలకు ఘన ఏర్పాట్లు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర)సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియాలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు యాజమాన్యం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ నెల 11న జరగనున్న ఈ కార్యక్రమాన్ని సార్థకంగా, ప్రేరణాత్మకంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం ఆదేశాల మేరకు, ఎస్ఓ టు జీఎం కోటి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో లైజన్ ఆఫీసర్లు, బీసీ & ఓబీసీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణ విధానం, వేదిక ఏర్పాట్లు, అతిథుల ఆహ్వానం, సభ నిర్వహణ, అధికారుల బాధ్యతల కేటాయింపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే మహాత్మా పూలే సమానత్వం, విద్యా విస్తరణ, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రజల్లో విస్తరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కోటి రెడ్డి మాట్లాడుతూ, కొత్తగూడెం ఏరియాలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు యాజమాన్యం ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. మహాత్మా పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, లైజన్ ఆఫీసర్ బి. అనంత రామయ్య, డివైఎస్ఈ (సివిల్) కె. రాజా రామ్, ఎస్. షకినాల సమ్మయ్య, సనబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయిలో VHND పై అవగాహన సదస్సు



లింగాల గణపురం ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర)జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం గ్రామంలోని కళ్లెం 3తీస అంగన్వాడీ సెంటర్ లో ఈరోజు గ్రామసర్పంచ్ బండ శోభ చంద్రమౌళి ఆధ్వర్యంలో జంప్రఅస కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బండ శోభ చంద్రమౌళి గ్రామంలోఆహారం ఆరోగ్యం మరియు విద్య ఇవి చాలా ముఖ్యమైన కార్యక్రమాలు వీటిని ఇలాంటి లోపం లేకుండా నిర్వహించడం మన భాధ్యత అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శి యాకలక్ష్మి, ఏఎన్ఎం యశోద, వాడు సభ్యులు ఆశా వర్కర్లు, పిల్లల తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# దిశా సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష

**ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘు రామ్ రెడ్డి**
**తాగునీరు, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**
**- మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్**


పాల్వంచ, ఏప్రిల్ 8.( విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దిశా సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా కేంద్ర ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి అధ్యక్షత వహించారు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కో-చైర్మన్‌గా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, దిశా కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గత దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి సమగ్రంగా సమీక్షించబడింది. ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి జిల్లా అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పనుల పురోగతిని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి, గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టంగా సూచించారు. ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90




శాతం నిధులు ఇస్తుందని, ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇచ్చే విధంగా మార్పు వచ్చి, మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖలో అనేక మార్పులు రావడం వలన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని, ప్రతి పథకం లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులకు సమయానికి ప్రయోజనాలు చేరేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రత, ఆహార నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, అంబులెన్స్, డయాలసిస్ సేవల విస్తరణ, సికిల్ సెల్ అనీమియా, హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాలపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి అని సూచించారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల కింద తాగునీటి సరఫరా మరియు పైప్‌లైన్‌లీకేజీలను తొలగించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరా పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, ఆర్ & బి, విద్యుత్ శాఖల పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఐటీడీఏ నిధులతో చేపట్టిన పనులలో ఆలస్యానికి కారణాలను వివరించాలని అధికారులు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.

మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించి, అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, మారుమూల ప్రాంతాల వరకు త్రాగునీటి సరఫరా కల్పించాలని, ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయడం కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రాధాన్యతగా తీసుకుని వాటి అమలును వేగవంతం చేయాలని, ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో చేరేలా పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని, పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. శాసన సభ్యులు తమ నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై అధికారులు సమగ్ర వివరణ ఇవ్వాలని కోరారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు తమ నియోజకవర్గాల్లో పథకాల అమలు స్థితిగతులపై అధికారుల నుంచి సవివర నివేదికలు కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శశికళ, డి ఆర్ డి ఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, దిశా కమిటీ సభ్యులు బుర్ర సురేష్, యేసుమని, స్వర్ణ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10 న ఉచిత ఆయుష్ మెడికల్ క్యాంపు . డా. తనూజ రాణి



భూపాలపల్లి జిల్లా 08 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ".ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "లో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం మరియు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో, ఆయుష్ డైరెక్టర్ డా. శ్రీకాంత్ బాబు మరియు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రమీల దేవి ఆదేశాల మేరకు ఈనెల 10 న హోమియోపతి తండ్రి శామ్యూల్ హనుమాన్ జయంతి సందర్భంగా ఉచిత ఆయుష్ మెడికల్ క్యాంపు నిర్వహించబడుచున్నట్లు జిల్లా ఆయుష్ వైద్యులు డా. తనూజా రాణి తెలిపారు. ఈ సందర్భంగా 10వ తీదీన ఉదయం నుండి ఇల్లందు క్లబ్‌లో ఉచిత యోగా శిబిరం నిర్వహించబడునని అన్నారు. అనంతరం భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని ఐజు×జ భవనంలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆర్థరైటిస్, గ్యాస్ట్రిక్ సమస్యలు, కిడ్నీ సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు, రక్తపోటు మరియు మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించబడునని అన్నారు. ఆయుర్వేద, హోమియోపతి మరియు యునాని వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయుష్ వైద్యులు డా. తనూజా రాణి విజ్ఞప్తి చేశారు.

## లింగ నిర్ధారణ చట్ట రిత్యా నేరం.డా. మధుసూదన్

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టం (PCPNDT Act) అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం నిర్వహించారు.**



భూపాలపల్లి జిల్లా 08 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఎవరైనా స్కానింగ్ కేంద్రాల్లో ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తే రూ. 10 వేలు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. అలాగే జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా క్రింది సూచనలను పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో పరికరాలను నిర్వహిస్తున్న వైద్యుల వివరాలు నమోదు చేయాలి. గర్భిణులకు సరిపడ కుర్చీలు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలి. వైద్యుల వివరాలు, స్కానింగ్ రుసుములు గోడపై స్పష్టంగా ప్రదర్శించాలి. గర్భిణుల స్కానింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేసి, వారి సంతకాలు తీసుకోవాలి. లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ ఆస్పత్రులు మరియు స్కానింగ్ కేంద్రాలు గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు లింగ నిర్ధారణ నిషేధంపై అవగాహన కల్పించాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు పూర్తిగా నిషేధితమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలను గుర్తించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దేవేందర్, డాక్టర్ సుధాకర్ డాక్టర్ సంధ్య, ఎన్‌జీవో ప్రతినిధి శ్యాంప్రసాద్, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ పోలీసుల ఉక్కుపాదం

**మార్చి నెలలో విస్తృత తనిఖీలు**
**120 ఎఫ్ఐఆర్‌లు,139 వాహనాల స్వాధీనం,**
**161 మంది నిందితులపై కేసులు.**
**కరీంనగర్ సీపీ గౌష్ ఆలం.**



కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్ 08.. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, నిల్వ మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని పోలీస్ అధికారులు తెలిపారు, మార్చి నెలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 120 కేసులు నమోదు చేసి, 139 వాహనాలను స్వాధీనం చేసుకుని,161 మంది నిందితులపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా, రోడ్డు భద్రత, పర్యావరణ సమతుల్యత, ప్రజా శాంతి భద్రతలపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. డివిజన్ వారీగా చర్యలుటౌన్ డివిజన్ పరిధిలో 15 కేసులు, 12 వాహనాల స్వాధీనం, 15 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు. రూరల్ డివిజన్ పరిధిలో అత్యధికంగా 73 కేసులు, 79 వాహనాల స్వాధీనం,98 మంది నిందితులపై కేసులు నమోదయ్యాయి. హుజురాబాద్ డివిజన్ పరిధిలో 32 కేసులు,48 వాహనాల స్వాధీనం, 48 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు. పోలీస్ స్టేషన్‌ల వారీగా ముఖ్య గణాంకాలుమార్చి నెలలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 28 ఎఫ్ఐఆర్‌లు, 36 వాహనాల స్వాధీనం, 40 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు, 24 వాహనాల స్వాధీనం, 24 మంది నిందితులు నమోదు అయ్యారు. ఎల్ఎండీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు నమోదయ్యాయి. మానకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కేసులు, 10 వాహనాలు, 15 మంది నిందితులు గుర్తించబడ్డారు. కరీంనగర్-II టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 కేసులు, 6 వాహనాలు, 9 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది (మార్చి వరకు) సమగ్ర గణాంకాలు2026 సంవత్సరంలో మార్చి నెల వరకు కమిషనరేట్ పరిధిలో మొత్తం 245 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, 357 వాహనాలను స్వాధీనం చేసుకుని, 422 మంది నిందితులపై కేసులు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు. డివిజన్ వారీగా:టౌన్ డివిజన్: 24 కేసులు, 27 వాహనాలు, 32 నిందితులురూరల్ డివిజన్: 139 కేసులు, 203 వాహనాలు, 241 నిందితులు హుజురాబాద్ డివిజన్: 82 కేసులు, 127 వాహనాలు, 149 నిందితులుపోలీసుల హెచ్చరికఅక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, విక్రయాల్లో పాల్గొనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సీపీ సందేశం"అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుంది. ఇలాంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. సంబంధిత పోలీస్ స్టేషన్‌ల పరిధిలో తనిఖీలు, నిఘా మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం" అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## రైతు బజారులో మౌలిక వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 08 ( విజన్ ఆంధ్ర ) : రైతు బజారులో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని రైతు బజార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రైతు బజార్ లో విక్రయదారులకు సౌకర్యవంతంగా ఉండేలా దిమ్మెలు నిర్మించి షెడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు బజారులో రోడ్లు, మంచి నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సేఫ్ మదర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహణ




కరీంనగర్(విజన్ ఆంధ్ర) మార్చ్ 08. ఈరోజు ప్రజాపాలన ప్రగతి పథకాలలో భాగంగా సేఫ్ మదర్ డే కార్యక్రమం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్)లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ,మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ,పాల్గొని అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ,గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ ప్రతి కుటుంబం మరియు సమాజం యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ గర్భిణీలు గర్భధారణ సమయంలో నిర్దిష్టంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని,సమతుల్య పోషకాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు,ప్రభుత్వము గర్భిణీ స్త్రీల మరియు శిశువుల ఆరోగ్య రక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మజ మాట్లాడుతూ గర్భిణీలకు సురక్షిత మాతృత్వం, ప్రసూతి ముందు మరియు తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఐహో సరస్వతి,పి ఓ ఎం హెచ్ న్ డాక్టర్ సన, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తల్లులు మరియు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన విద్యార్థులు



ఖమ్మం, ఏప్రిల్ 8( విజన్ ఆంధ్ర ): స్థానిక ఎస్ ఆర్ బి జి.ఎన్.ఆర్ కళాశాల ఎన్.సి.సి,ఎన్.ఎస్.ఎస్ వాలింటర్లు,ఇతర విభాగాల విద్యార్థులు బుధవారం నాడు ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రక్తదానం...ప్రాణదానంతో సమానమని అన్నారు. విద్యార్థులు సామాజిక బాధ్యత తో ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి రక్తనిధి కేంద్ర ప్రతినిధి,డా. సందీప్, మెడికల్ హెల్త్ సిబ్బంది,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా. ఎం. సునంద,ఎన్.సి.సి ఆఫీసర్ డా. ఓంకార్,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం. పిచ్చయ్య వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి ,డా. శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా కళాశాల ఉమెన్ సేఫ్టీ క్లబ్ ఆధ్వర్యంలో వివాహితులైన విద్యార్థినులకు సేఫ్టీ మదర్ హుడ్ గురించి డా. శ్రియ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో డా. షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి**

మల్కాజిగిరి, ఏప్రిల్ 8,(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్కాజ్గిరి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి నియోజకవర్గంలోని వివిధ డివిజన్ లకు నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఆనంద్ బాగ్ లో క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి- 183, బలరాం నగర్ -184, నేరేడ్ మెట్ -188, యాప్రాల్ -189 డివిజన్ ల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ డివిజన్ లకు నూతనంగా అధ్యక్షులను ఎన్నుకున్నారు. మల్కాజిగిరి డివిజన్ ప్రెసిడెంట్ గా జీడి. సంపత్ కుమార్ గౌడ్, బలరాంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ గా శ్రీకాంత్ ముదిరాజ్, నేరేడ్ మెట్ డివిజన్ ప్రెసిడెంట్ గా తారక రాఘవన్, యాప్రాల్ డివిజన్ ప్రెసిడెంట్ గా చిత్ర గోకుల్ గా ఎన్నుకున్నట్లు లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.

# కమిషన్లకు అలవాటు పడ్డ వారే రాద్ధాంతం చేస్తున్నారు

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : గొల్లపల్లి రిజర్వాయర్ కావాలని జీవో నెంబర్ 105 తీసుకువచ్చింది ఎవరనీ జూన్ 10 2015 బిఆర్ఎస్ పార్టీ వచ్చిన తర్వాత జీవోను తీసుకువచ్చిన నాయకులు నిండు రిజర్వాయర్లు పేరు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి లో ఒక భాగమైంది ఏదుల రిజర్వాయర్ 2800 ఎకరాలలో రిజర్వాయర్ నిర్మాణం అయిందనీ ఆయన పేర్కొన్నారు. ఏదుల రిజర్వాయర్ వనపర్తి నియోజకవర్గంలో నిర్మాణం అయిందే తప్ప దాని నుంచి వనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఒక్క ఎకరాకు కూడా నీళ్లు అందే పరిస్థితి లేదన్నారు. ముందు దీనికి సమాధానం చెప్పి తప్పు చేసినమని వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాయాలని ఎమ్మెల్యే విమర్శించారు. ఒక్క ఎకరానికి నీళ్లు తీసుకోవచ్చు అని అబద్ధపు మాటలు చెప్పడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. నీళ్లు తీసుకునేందుకే రెగ్యులేటర్ ఏర్పాటు చేశామని చెప్పే నాయకులు రెగ్యులేటర్ దాని కింద ఉన్న బుద్ధారం రిజర్వాయర్ లో ఎత్తు ఎంత అని ఆయన ప్రశ్నించారు. రెగ్యులేటర్ ఏర్పాటు చేసిన వ్యక్తులు రిజర్వాయర్ ద్వారా ఇంత ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని అలైన్మెంట్ ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. గొల్లపల్లి రిజర్వాయర్ అవసరం లేనప్పుడు 2015వ సంవత్సరంలో ఏదుల రిజర్వాయర్ నిర్మాణం తర్వాత 2016లో జీవో తీసుకువచ్చింది మీరు కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అందుకు సంబంధించి ఆర్ వి అసోసియేషన్ వారి ద్వారా డ్రోన్ సర్వేలు నిర్వహించింది నిజం కాదా అని ఆయన అని ఆయన నిలదీశారు. సర్వేకు డబ్బులు సరిపోడం లేదని అంటే మరో నాలుగు



కోట్లు సర్వే కేటాయించిన మీరు కాదా అని ఆయన అన్నారు. కి సంబంధించి 4 లక్షల 20వేల ఆయకట్టు ఉంటుందని, ఇందులో జొన్నలబొగడ, ఎల్లూరు, గుడిపల్లి ఉంటాయని ఈ మూడు రిజర్వాయర్ల కలిపి మూడు టీఎంసీల నీరు కూడా లేదని ఇందుకు సంబంధించి లైవ్ రిజర్వాయర్లు కావాలని 90 రోజుల్లో నీటిని ఎత్తిపోసుకుని స్టాక్ చేసుకునేందుకు మరో 40 రిజర్వాయర్లు 16 టీఎంసీ కావాలని అప్పుడున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన విషయం మర్చిపోసి మాట్లాడుతున్నారని ఆయన గుర్తుకు చేశారు. ఈ రిజర్వార్లకు సంబంధించి రూ. 4250 కోట్లు అవుతాయని సర్వే సంస్థ వెల్లడించడంతో అప్పటి ప్రభుత్వ ఆర్థిక తక్కువ బడ్జెట్‌తో ఎక్కువ నీటి సామర్థ్యం గల రిజర్వాయర్లు మాత్రమే గుర్తించండి అని చెప్పడంతో 7 3 2019 రోజున అంతొద్దు 20 రిజర్వాయర్లను మాత్రమే కన్సిడర్ చేయండి 2,460 కోట్లు అవుతాయి వాటిని అప్రూవల్ చేయండి అని అప్పటి ముఖ్యమంత్రి చెప్పడంతో అధికారులు అధికారికంగా అప్లోడ్ చేసి ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ 20 రిజర్వాయర్లలో వనపర్తికి సంబంధించి గొల్లపల్లి రిజర్వాయర్ గోపాల్పేట, ఖిల్లా ఘణపురం రిజర్వాయర్, బుద్ధారం రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్ , గట్లఖానాపురం రిజర్వాయర్, ఈ 6 రిజర్వాయర్లలో ఆరు నుంచి ఎనిమిది టిఎంసిల నీటి నిల్వ ఉంటుందని పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రతీది చేసింది ఆనాటి బిఆర్ఎస్ పార్టీ నాయకులేనని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసింది ఏమీ లేదని అప్పుడున్న ప్రాజెక్టులనే ప్రస్తుతం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులపైనే తాను అసెంబ్లీలో మాట్లాడానని అట్ల మాట్లాడిన దానికి ఇక్కడున్న కొంతమంది గత పాలకులు వారి చెంచాలతో రిజర్వాయర్లు వద్దంటూ దొంగ దీక్షలు చేయించడం విడ్డూరమని ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వానికి ఎలాంటి వినతులు ఇవ్వకుండానే అనవసరమైన ధర్నాలు చేయడం సమంజసం కాదన్నారు. ఇన్ని జీవోలు ఇచ్చింది అప్పుడున్న ఇరిగేషన్ శాఖ మాత్యు హరీష్ రావుని ఆయన గుర్తించారు. వారి హయాంలో చేపట్టిన రిజర్వాయర్ల నిర్మాణంలో భూములు కోల్పోయిన కొంతమంది నష్ట పరిహారాలు ఇవ్వకుండా నాన్న ఇబ్బందులకు గురి చేసిన మీరు నేను నీతులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. తొమ్మిదినర సంవత్సరాలలో అభివృద్ధి పేరు మీద వనపర్తి నియోజకవర్గంను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. వనపర్తి నియోజకవర్గం పునర్వ్యవస్థీకరణలో అప్పటి రాజుగారు నిర్మించిన రిజర్వాయర్లన్నీ డౌన్ స్టీమ్ లోకి వెళ్లిపోయాయని కేవలం బుద్ధారం, బుద్ధారం స్టేజ్ టు, పోల్కే పహాడ్, గొల్లపల్లి రిజర్వాయర్ల నుంచి మాత్రమే వనపర్తి నియోజకవర్గానికి సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఈ రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టాలని నేటి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి విన్నవించి ఉన్నామని త్వరలోనే నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు లాభసాటి పంటలను సాగు చేయాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర) : రైతులు లాభసాటి పంటలను సాగు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు. బుధవారం కోట్ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు ఉద్యానవన పంటల సాగును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు ఉద్యానవన పంటలు సాగు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఉద్యానవన పంటలకు ప్రభుత్వ ఇచ్చే సబ్సిడీని సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆరబెట్టిన పసుపు పంటను, ఫామాయిల్ పంటను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలతో పాటు ఫ్యాన్లను అమర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పరిశీలించి పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని ఆయన సూచించారు. పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో నిర్వహించిన ప్రత్యేక తరగతిని సందర్శించి సబ్జెక్టు బోధనపై కలెక్టర్ ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ల్యాబరేటరీ, ఇన్వార్డ్ రోగుల గదిని, గర్భిణీ స్త్రీల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణానికి అంచనాలను రూపొందించి సమర్పించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ లబ్ధిదారుకు సూచించారు. 2అనంతరం అన్నసాగర్ ప్రీ ప్రైమరీ స్కూల్ ను కలెక్టర్ సందర్శించారు. పిల్లలకు ఇచ్చే యూనిఫామ్, స్టేషనరీ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ తో పాటు డిఇఓ రేణుకాదేవి, ఉద్యానవన శాఖ అధికారి సత్తార్, శాఖ అధికారి తహసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ డిఈ సాజిద్, ఏఈ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు చట్ట ప్రకారం వర్తించే ఆదివారం సెలవు ఇవ్వాలి..

**అవార్డు కొరకు పని భారం పెంచుతున్న పాలకులు, అధికారులు..**

**బిఆర్టియూ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ..**



సూర్యాపేట ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర): మున్సిపల్ కార్మికులకు చట్ట ప్రకారం వర్తించే ఆదివారం సెలవు ఇవ్వాలని బిఆర్టియూ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ వద్ద మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికలో భాగంగా రేయనక పగలనక ఎర్రటి ఎండను సైతం భరిస్తూ వెట్టి చాకిరీ చేస్తున్న మున్సిపల్ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి అధికారంలో ఉండి మూడు సంవత్సరాలు అవుతున్న కార్మికులకు వేతనాలు ఎందుకు పెంచడంలేదన్నారు. ప్రతి నెల 5వ తేది వరకు వేతనాలు అకౌంట్ లో వేస్తే పిఎఫ్,ఈ ఎస్ఐ అమలులో ఎలాంటి చిక్కులు ఇబ్బందులు రావని,కానీ మున్సిపల్ అధికారులు, కమీషనర్ మాత్రశీ కార్మికులకు చట్ట ప్రకారం రావాల్సిన హక్కులు ఆదివారం సెలవులు పండుగ రోజుల్లో గతం లో 9 గంటల వరకు పని చేసే వారని అన్ని హక్కులు లేకుండా రాకుండా కమీషనర్ చేయడం ఏమిటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిపెస్టోలో మున్సిపల్ కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ కార్మికులకు 26వేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పారన్నారు. 80 మంది మున్సిపల్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది కాంట్రాక్టర్ ద్వారా 12 వేల రూపాయల వేతనం ఇస్తున్నారని, వాళ్ళకు చట్ట ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేసి మిగతా కార్మికులతో పాటు సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొందరు మహిళలు తమ బాధలు చెప్పుకుంటూ 2,3 నెలలకు, నైట్ డ్యూటీ లు వేస్తున్నారని పక్షపాత దృష్టితో కొందరు పురుషులకు అసలు నైట్ డ్యూటీ వేయకుండా మహిళలకు రెగ్యులర్గా వేస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహిళలు వాపోయారు. కాలువలు,రోడ్లను శుభ్ర పరిచినప్పటికి ఇంకా ఇంకా చేయాలని కొత్తగా వచ్చిన పాలక వర్గం వారు మరి వెంట పడి పని చేపిస్తూ,సూర్యాపేటకు అవార్డు రావాలని అంటున్నారని తెలిపారు. ఎండకాలం వల్ల చెట్ల ఆకులు రాలి కాలువలు ఎంత తీసిన మరుసటి రోజు కాలువ నిండిపోతున్నదని మా రెక్కలు ముక్కలు చేసుకుని ఎండలో పని చేస్తున్నామని వాపోయారు. అవార్డు కొరకు పని భారం పెంచవద్దని,మానసిక ఉల్లాసం కొరకు కుటుంబంతో గడపాలని ఆదివారం సెలవు ఇచ్చారని ప్రణాళికలో అమలు చేయకపోవడం ఏమిటనిపై సమస్యలను అధికారులు పరిష్కారం చేయని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ట్రాక్టర్, ఆటో డ్రైవర్ల కు స్కిల్డ్ వేతనం ఇవ్వాలని లేనిచో అన్ని వర్గాల కార్మికుల తో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వేంకటాద్రి, నాగేశ్వరావు శ్వేత, కుమారి,సువార్త,కళమ్మ, వెంకటమ్మ, సతీష్,నవీన్,ఉప్పలయ్య,మారయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి

### ఇదో గొప్ప సుదినమంటూ ట్రంప్ పోస్ట్

వాషింగ్టన్,ఏప్రిల్8: ఇరాన్‌తో కాల్పుల విరమణపై అమెరికా డీల్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ప్రకటన చేశారు. ప్రపంచ శాంతికి ఇది గొప్ప దినం అన్నారు. ఇరాన్ ఇదే కోరుకుంటోందన్నారు. తాజా వార్‌లో ఇరాన్ చాలా దెబ్బతిన్నట్లు చెప్పారు. హోర్ముజ్ జలసంధిలో మళ్లీ చమురు నౌకల సందడి పెరుగుతుందని, దీనికి అమెరికా సహకరిస్తుందన్నారు. చాలా పాజిటివ్ యాక్షన్ ఉండబోతుందన్నారు. పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదిస్తారని, ఇరాన్ మళ్లీ పునర్ నిర్మాణ పనలు మొదలుపెడుతుందన్నారు. ఇక రాబోయే రోజుల్లో పశ్చిమాసియాలో స్వర్ణ యుగం ఉండబోతుందన్నారు. తనకు నమ్మకం ఉందన్నారు. రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని విక్టరీగా చెప్పుకున్నారు. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇండోనేషియా స్వాగతించింది.

## బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతును విజయవంతం చేయండి :జూపల్లి కృష్ణారావు


### పిడమర్తి రవితో కలిసి గోడపత్రిక విడుదల చేసిన మంత్రి జూపల్లి

ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు విజయవంతం చేయాలని సంబంధించిన పోస్టర్ని ఎక్సైజ్ పర్యాటక మరియు సంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం నిబద్ధత పనిచేస్తుందని అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగానే పది పేదవారికి ప్రజా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో బషీర్ బాగ్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించే బ్లూ బ్లాక్ గ్రీన్ కవాతు ను రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పిడమర్తి రవి మాట్లాడుతూ ఏప్రిల్ 14న సాయంత్రం నాలుగు




గంటలకు ప్రారంభమయ్యే బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతును ప్రారంభిస్తున్నామని రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, తెలంగాణ మహిళా జాగృతి అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి, నాయకులు దేవరకొండ నరేష్, బీఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, రమేష్, ఆసిఫ్, మల్లికార్జున్, మల్లేష్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు


## సూర్యాపేట కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించాలి..



సూర్యాపేట ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర): సూర్యాపేటలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో సంగీత జనరల్ హాస్పటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. సంగీత హాస్పిటల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు సేవలను అందించాలన్నారు. స్థానిక ప్రజలకు మెరుగైన చికిత్స అందుబాటులోకి రావడం శుభ పరిమాణం అన్నారు. అనంతరం అతిథులను బొకే, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్, కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, పిల్లల భవాని రమేష్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్, సేవదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్,వాజిద్ మియా,దొంతిరెడ్డి సైదిరెడ్డి,డాక్టర్ సంగీత,కుంభజడ బాల గంగాధర్,చిన్నపాక యాదగిరి,అర్వపల్లి సర్పంచ్ విద్యాసాగర్,భైరబోయిన మహారాజ్,తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ సహకార సంస్థ యొక్క వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించిన సైబరాబాద్ సీపీ డాక్టర్ .ఎం రమేష్





శేరిలింగంపల్లి, ఏప్రిల్ 8 :(విజన్ ఆంధ్ర): సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మూడవ సర్వసభ్య సమావేశం ఈరోజు కమిషనరేట్ ఆడిటోరియం లో సైబరాబాద్ పోలీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ప్రెసిడెంట్ సైబరాబాద్ సీపీ డా. ఎమ్.రమేష్, అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో సెక్రటరీ ఎస్ బీ ఏడీసీపీ ఎస్. రవికుమార్ స్వాగతోపన్యాసం ఇస్తూ ఇట్టి సొసైటీ 1951 వ సంవత్సరం లో హైదరాబాద్ రూరల్ జిల్లా నందు ఏర్పాటు చేసారని, 10 రూపాయలతో మొదలుకొని దినదినాభివృద్ధి చెందుతూ ఇప్పుడు 100 కోట్ల టర్నోవర్ కు చేరినది అని తెలిపారు. ఉపాధ్యక్షులు అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ కార్యకలాపాలు మరియు సభ్యుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ కాలంలో 681 మంది సభ్యులకు 8.5 శాతం వడ్డీతో రూ. 43,09,25,000 రుణాలను అందించామని తెలిపారు. అలాగే చనిపోయిన ఆరుగురు సభ్యుల కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశామని, 93 మంది సభ్యులకు చెందిన 105 మంది పిల్లలకు రూ. 9.65 లక్షల స్కాలర్‌షిప్‌లు ఇచ్చామని పేర్కొన్నారు. వీటితో పాటు మరణించిన నలుగురు సభ్యులకు సంబంధించిన రూ. 9,87,864 రుణాన్ని పూర్తిగా మాఫీ చేసినట్లు ఆమె వెల్లడించారు. సిపిసిసిఎస్ అధ్యక్షులు, సైబరాబాద్ సీపీ డా. ఎమ్.రమేష్ మాట్లాడుతూ, సైబరాబాద్ పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సిపిసిసిఎస్ (CPCCS) పనితీరును ప్రశంసిస్తూ, రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా ఈ సంస్థ అత్యంత పారదర్శకంగా, దిగ్విజయంగా నడుస్తోందని కొనియాడారు. సభ్యుల పొదుపు మరియు ఆర్థిక భద్రత విషయంలో సంస్థ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు. సొసైటీకి వచ్చిన ఇన్కమ్ టాక్స్ నోటీసుల విషయంలో ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకుంటామని, ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కోశాధికారి జి. మల్లేష్ గారు ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ 13 శాతం డివిడెండ్ ప్రకటించి తీర్మానాలను ప్రవేశపెట్టగా, కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ నుండి టి. రమాదేవి హాజరై సంస్థ కార్యకలాపాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, సైబరాబాద్ సీఏఆర్ హెడ్క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ట్రాఫిక్ డీసీపీ -1 రంజన్ రతన్ కుమార్ మరియు వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## తల్లి శిశు మరణాల రేటును తగ్గించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర): సురక్షిత మాతృత్వం ద్వారా తల్లి-శిశు మరణాల రేటును తగ్గించడం సాధ్యమవుతుందని, ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని, సురక్షిత ప్రసవాన్ని నిర్ధారించుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారము ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో వైద్య శాఖ అధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాలు ఏప్రిల్ 6 నుండి 11 వరకునిర్వహిస్తున్న కార్యక్రమములో బాగంగా కల్లెక్టేట్ కార్యాలయ సమావేశ హాలు నందు జిల్లా విద్యా ఆరోగ్యా శాఖ అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమము లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తల్లి-శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా సురక్షిత మాతృత్వంపై దృష్టి సారించాలని, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, పోషకాహార కార్యక్రమాలు ప్రసవ సదుపాయాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రీ-నాటల్ చెకప్‌లు చేయించుకోవాలని, కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని సూచించారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం, టీకాలు సమయానికి తీసుకోవడం, సమతుల ఆహారం తీసుకోవడం పై అవగాహన పెంచాలని తెలిపారు. తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వంద శాతం సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని, హోమ్ డెలివరీలను తగ్గించి



ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలను పెంచాలని, అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆశా, ఏఎన్ఎం సిబ్బంది గ్రామస్థాయిలో గర్భిణీలను గుర్తించి, వారికి అవసరమైన సేవలు అందేలా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. తల్లి-శిశు మరణాల రేటును తగ్గించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి లు ఆశలు ,అధికారులు గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమము లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి స్వర్ణ కుమారి , డి సి ఎచ్ ఎస్ డాక్టర్ ఆనంద్, ,డి ఆర్ డి ఎ శ్రీనివాస్ ,జి జి ఎచ్ ఎస్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, ప్రోగ్రాం అధికారులు రవీందర్, పవిత్ర, డి డబ్ల్యూ ఓ కృష్ణవేణి, సంబంధిత అధికారులు ,ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





కల్లూరు,ఏప్రిల్08(విజన్ ఆంధ్ర ): మండలం పరిధిలో పేరువంచ గ్రామం లో బుధవారం కోర్లగూడెం సొసైటీ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మండల తహసీల్దార్ బ్రహ్మేశ్వర రావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఏవో రూప. ఈకార్యక్రమంలో తహసీల్దార్ మరియు చైర్మన్ లు మాట్లాడుతూ ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తోంది అని ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు దళారులను నమ్మి నష్ట పోవద్దని,సొసైటీ కి వచ్చే ప్రతి రైతు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని వారు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఐ హరి ప్రసాద్, నారాయణపురం అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ పరిమి కృష్ణవేణి పంచాయితీ కార్యదర్శి కందాల రాజు, ముగ్గు వెంకటాపురం కార్యదర్శి ఆంజనేయులు,జి.పి.వో నాగరాజు,సొసైటీ సిబ్బంది నవీన్, సౌజన్య,సీనియర్ నాయకులు కీసర మోహన్ రెడ్డి,వడ్ల మూడి గంగాధర్ (నానాజీ),మాజీ సర్పంచ్ విజయ రావు,కీసర రవీందర్ రెడ్డి, నడికోప్పు నరసింహారావు, పరిమి భరత్,రెవిన్యూ సిబ్బంది,వార్డు మెంబెర్ బడుగు వెంకటేశ్వర రావు,యం.మాధవ రావు,కె.ఉపేంద్ర, రైతులు పాల్గొన్నారు.

# మాతా-శిశు ఆరోగ్యం మెరుగుదలపై దృష్టి పెట్టాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఏప్రిల్ -08( విజన్ ఆంధ్ర ) : ఆరోగ్యకరమైన తల్లి తోనే ఆరోగ్యవంతమైన కుటుంబం, బలమైన సమాజానికి పునాది అని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో మూడో రోజు సందర్భంగా జిల్లా స్థాయి సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి, తల్లి ఆరోగ్యం అనేది ఒక కుటుంబానికే కాకుండా మొత్తం సమాజ ఆరోగ్య స్థితిని ప్రతిబింబించే కీలక సూచిక అని అన్నారు. తల్లి ఆరోగ్యం మెరుగుపడితేనే శిశువుల ఆరోగ్యం, కుటుంబ స్థిరత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. మాతా-శిశు మరణాల తగ్గింపులో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి మంచి ఫలితాలు సాధించినప్పటికీ, ఇంకా మరింత మెరుగుదల అవసరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో మాతా-శిశు ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని అన్నారు. హైరిస్క్ గర్భిణీలను తొందరగా గుర్తించడం, సమయానికి సరైన వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి గర్భిణీని తొలి దశలోనే నమోదు చేయడం, క్రమం తప్పకుండా గర్భధారణ పరీక్షలు నిర్వహించడం, హీమోగ్లోబిన్, రక్తపోటు పరీక్షలు, అవసరమైన పోషకాహార సూచనలు ఇవ్వడం, ఐరన్ మరియు ఫోలిక్ ఆమ్ల మాత్రలు సమయానికి అందించడం తప్పనిసరి అని సూచించారు. రక్తహీనత, రక్తపోటు, గర్భకాల మధుమేహం వంటి సమస్యలను సబ్ సెంటర్, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలలో సమర్థంగా గుర్తించి చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో తల్లి-శిశు సేవలను విస్తరించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గర్భధారణ ప్రారంభ దశ నుంచి ప్రసవానంతర కాలం వరకు నిరంతర వైద్య సేవలు అందించడం అత్యంత కీలకమని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం, శిశు పోషణ, కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై చైతన్యం కలిగి ఉండాలని, ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని విశ్వసించి వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవం పొందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు, శిశు మరణాలను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పనిచేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.

## డయాబెటిస్ రోగుల్లో పిఏడి సమస్య వేగంగా పెరుగుతుంది

### - యశోద హాస్పిటల్ వైద్యులు ఎస్. శ్రీకాంత్ రాజు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08(విజన్ ఆంధ్ర ) : డయాబెటిస్ ఉన్న వారిలో పిరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ ( పి ఏ డి ) సమస్య వేగంగా పెరుగుతోందని సీనియర్ కన్సల్టెంట్, వాస్క్యులర్ సర్జన్, ఎండో వాస్క్యులర్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్ యశోద హాస్పిటల్ (హైటెక్ సిటీ యూనిట్) వైద్యులు ఎస్. శ్రీకాంత్ రాజు అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్త ప్రసరణ తగ్గడం పై అవగాహన అత్యవసరమని పేర్కొన్నారు. అంతేకాకుండా డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి తెలియకపోవచ్చని సూచించారు. సాధారణంగా డయాబెటిక్ రోగి నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండడం, మానని గాయాలు,వేళ్ళు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో కాళ్ళ రక్తపోటు పరీక్ష, డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందే గుర్తించి చికిత్స చేయొచ్చు అన్నారు. డయాబెటిస్ రోగులు రక్త చెక్కెరను నియంత్రలో ఉంచుకోవడం ఎంతో అవసరం అన్నారు. అంతేకాకుండా ధూమపానం మానాలన్నారు. డయాబెటిస్ రోగులకు పిఏడి సమస్య ఉత్పన్నమైతే అవసరమైతే మందులు లేదా యాంజియో ప్లాస్టివంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతిరోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల సలహా తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు పోయే ప్రమాదాన్ని పూర్తిగా నివారించుకోవచ్చని వైద్యులు శ్రీకాంత్ రాజు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ నవీన్ కుమార్ పాలకుర్తి పాల్గొన్నారు.

## పదోన్నతి చిహ్నాలు బహుకరించిన జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : మహబూబ్‌నగర్ జిల్లా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ , డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (DCRB)లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పదోన్నతి సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి తమ కార్యాలయంలో పదోన్నతి చిహ్నాలను బహుకరించారు. డిసిఆర్‌బి లో విధులు నిర్వహిస్తున్న జనార్ధన్ PC.No.492, వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కరుణాకర్ చారి PC No.1028 మరియు శ్రీనివాస్ PC No.1999 పోలీస్ కానిస్టేబుల్ హోదా నుండి హెడ్ కానిస్టేబుల్ హోదాకు పదోన్నతి పొందిన సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేస్తూ, పదోన్నతి ద్వారా వచ్చే అదనపు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు నిబద్ధతతో సేవలు అందించాలని సూచించారు. శాఖ ప్రతిష్టను మరింత పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో DCRB DSP రమణా రెడ్డి, వర్టికల్ DSP బాలాజీ, DCRB ఇన్స్పెక్టర్ నర్సింలు , వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య పాల్గొన్నారు.

## ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సికెఎం ఆసుపత్రిలో సురక్షిత మాతృత్వ దినోత్సవం నిర్వహణ



వరంగల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్08(విజన్ ఆంధ్ర); ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సి.కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు , జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు తల్లి ప్రాముఖ్యతపై మాట్లాడి, తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారం, సమయానుకూల వైద్య పరీక్షలు, సురక్షిత ప్రసవంపై వివరించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే తల్లి-శిశు సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అంతకుముందు సి.కే.ఎం ప్రసూతి ఆసుపత్రిలోని ఓపీ మరియు ఇతర వార్డులను ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి సందర్శించి గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలను నేరుగా తెలుసుకున్నారు. అక్కడ చికిత్స పొందుతున్న గర్భిణీలతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వైవి గణేష్, సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులు, జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల సమస్యలపై చైతన్య ప్రచార యాత్ర



మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : వీధి వ్యాపారుల సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్నగర్ పట్టణంలో చైతన్య ప్రచార యాత్రను నిర్వహించారు. ఈ యాత్ర సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వీధుల్లో పర్యటిస్తూ చిరు వ్యాపారుల కేంద్రాలను సందర్శిస్తూ సమస్యలను వివరిస్తూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తిస్తూ యాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రతి వ్యాపార కేంద్రంలో ఉన్న యజమానులకు సిపిఐ ప్రచార కరపత్రాలను పంపిణీ చేశారు. చిరు వ్యాపారుల సమస్యలన్నిటిని గుర్తించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మొగులయ్య సాయికుమార్ యాదగిరి దేవానంద్ యాదయ్య రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### - మెగా వైద్య సేవల దిశగా ముందడుగు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : మహబూబ్ నగర్ పట్టణంలోని బండమీది పల్లిలో సద్గురు శ్రీశ్రీశ్రీ మధుసూదన్ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్, "వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ" మిషన్ శ్రీ జయరామ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించనున్న సాయి ఆరోగ్య సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు వైద్య సేవల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి భారీ ఖర్చులు భరించాల్సిన పరిస్థితి నెలకొన్నదని, ఈ నేపథ్యంలో ఇక్కడే అధునాతన వైద్య సదుపాయాలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరగడం ఒక చారిత్రాత్మక ముందడుగని అన్నారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని, ఉచిత వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక సదుపాయాలతో ఏర్పడనున్న ఈ ఆసుపత్రి ద్వారా జిల్లాలో ఆరోగ్య సేవల ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు. మహబూబ్ నగర్‌లో ఆరోగ్య రంగానికి ఇంకా పెద్ద స్థాయిలో అభివృద్ధి అవసరముందని స్పష్టం చేశారు. చిన్న అనారోగ్య సమస్యలకే ప్రజలు లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉందని, పేద కుటుంబాలు అప్పులపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులు సేవలు అందిస్తున్నప్పటికీ, పెరుగుతున్న జనాభా అవసరాలకు అవి సరిపోవడం లేదని, అందుకే ఇలాంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు మరింత అవసరమని తెలిపారు. భవిష్యత్తులో మహబూబ్ నగర్‌ను ఆరోగ్య రంగంలో అభివృద్ధి చెందిన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో పాటు మెడికల్ కాలేజీల స్థాపన దిశగా కూడా కృషి చేయాలని సూచించారు. ప్రజల సహకారం, సేవా సంస్థల భాగస్వామ్యం, ఎన్ఆర్ఐల మద్దతుతో ఈ లక్ష్యాలను సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సహకారం కూడా పొందేందుకు ప్రయత్నిస్తామని, అవసరమైతే ఉన్నత స్థాయిలో ఈ అంశాన్ని ప్రస్తావిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, శ్రీ జయరామ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బెక్కెరి రాంరెడ్డి, కళ్యాణ్ , రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, మద్ది అనంత రెడ్డి, మద్ది యాదిరెడ్డి, హేమంత్ రెడ్డి, కార్పొరేటర్లు రమేష్ బాబు, పాండురంగ రెడ్డి, నాయకులు గోవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందాలి

### - సురక్షిత మాతృత్వం కొరకు వైద్యుల సూచనలు సలహాలు తప్పకుండా పాటించాలి....

### - జిల్లా అదనపు (రెవిన్యూ) కలెక్టర్ పి. అమరేందర్.




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఏప్రిల్ 08 : జిల్లా లోని ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందేలా వైద్య ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ అన్నారు. బుధవారం నాడు 99 రోజుల ఆరోగ్య మిషన్ కార్యక్రమం లో నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన వారోత్సవంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గర్భవతులకు బాలింతలకు సురక్షిత మాతృత్వం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గౌరవ జిల్లా అదనపు కలెక్టర్ పి. అమరేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం, సమాజం బాగుంటుందని,మహిళా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి మహిళ విద్యావంతురాలు అయితే వైద్యులు ఆరోగ్య సిబ్బంది చెప్పిన విషయాలు పట్ల సంపూర్ణ అవగాహన కలుగుతుందని తద్వారా మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలుగుతుందని, మహిళలు గర్భం దాల్చడానికి ముందుగా మానసికంగా సంసిద్ధం కావాలని,రక్తహీనత నివారించడానికి స్థానికంగా లభించే పచ్చని ఆకుకూరలు, కాయగూరలు,పండ్లు, తృణధాన్యాలు తదితర పౌష్టికాహారం తీసుకోవాలని,వైద్యుల సూచనలు పాటించాలని, బిడ్డకు బిడ్డకు మధ్య కనీసం 3 సంవత్సరాల వ్యవధి,కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని తెలియజేశారు. డి ఎం.హెచ్.ఓ డాక్టర్ కే.రవికుమార్ నాయక్ మాట్లాడుతూ గర్భం దాల్చిన మహిళా 12 వారాల లోపు గ్రామం లోని ఎ.ఎన్.ఎం.దగ్గర నమోదు చేసుకోవాలని, ఐరన్ ఫోలిక్,క్యాల్షియం,బి.సి. మాత్రలు తప్పకుండా గర్భవతులు వేసుకోవాలన్నారు.ప్రతి గర్భవతి కచ్చితంగా గైనకాలజిస్ట్ డాక్టర్ చెకప్ లు చేయించుకుని వారి సూచనలు పాటించాలని, వారి సలహా మేరకు బర్త్ ప్లాన్ చేసుకోవాలని, సాధారణ ప్రసవం అయ్యేలా వ్యాయామాలు, పౌష్టికాహారం తెలుసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ టి. ఉషారాణి మాట్లాడుతూ గర్భం దాల్చిన ప్రతి మహిళ కాన్పు తర్వాత తల్లి బిడ్డ క్షేమంగా (సురక్షిత మాతృత్వం) ఉండేలా ముందస్తుగా పరీక్షలు చేయించు కోవాలని,జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సుశిక్షితులైన నర్సింగ్ సిబ్బంది,వైద్య నిపుణులు ఉన్నారని , వారి సూచనలు ప్రతి గర్భవతి పాటించాలని తద్వారా 90% సాధారణ ప్రసవాలు జరుగుతాయని తెలియజేశారు. తదనంతరం స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్లు డాక్టర్ నీలిమ,డాక్టర్ సుప్రియ గర్భవతులకు, బాలింతలకు తగిన సూచనలు సలహాలు తెలియజేశారు. ఆస్పత్రిలో ప్రతిరోజు 10 నుండి 15 ప్రసవాలు జరుగుతాయని నెలలో 430కు పైగా డెలివరీలు జరుగుతున్నట్లు తెలిపారు.తర్వాత జిల్లా అదనపు కలెక్టర్ గారి చేతుల మీదుగా సురక్షిత మాతృత్వ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ డాక్టర్ రవిశంకర్,డాక్టర్ ప్రశాంత్,ఆర్ఎంఓ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ కవిత డాక్టర్ సాత్విక,జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలాచారి, నర్సింగ్ సూపరీశీడెంట్లు శైలజ,హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ,ఓరుగంటి శ్రీనివాసులు,నర్సింగ్ అధికారులు ఆనంద్, రూప,సువేదా, ప్రసన్న, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి,వివిధ గ్రామాల గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20 లక్షల ముడా నిధులతో శంకుస్థాపన



మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండల కేంద్రంలోని సనాతన సంగమేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో రూ.20 లక్షల ముడా నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సామూహిక కార్యక్రమాల నిర్వహణకు కమ్యూనిటీ హాల్స్ ఎంతో అవసరమని తెలిపారు. ఈ హాల్ నిర్మాణంతో స్థానిక ప్రజలకు వివాహాలు, సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సౌకర్యం కలుగుతుందని చెప్పారు. ప్రాంత అభివృద్ధికి మౌలిక సదుపాయాల విస్తరణ కీలకమని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజల సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల కృష్ణయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్ , సర్పంచ్ ఇస్నాతి సుధాకర్, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు కంచిని లక్ష్మణ్ , షెబ్బీర్ హుస్సేన్, శ్రీనివాసులు ,బొక్కి రాములు , బైకని వెంకటేష్, కలీం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ భూములను కాపాడాలి

- దళిత సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు
- సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం
- దళిత సంఘాల ఐక్యవేదిక



మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : ఎస్సీ కార్పొరేషన్ భూములను కాపాడాలని అంబేద్కర్ కళాభవన్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. దళిత సంఘాల నేత పాప గళ్ళ కొండయ్య మాట్లాడుతూ సర్వే నెం 247,250లో అక్రమ ఇళ్లను కూల్చి, ఎస్సీ కార్పొరేషన్ భూములను కాపాడాలని వారు కోరారు. దళిత సంఘాల నేత శ్రీరాములు మాట్లాడుతూ అంబేద్కర్ కళాభవన్ ఆవరణంలో ఉర్దూగర్ నిర్మాణ పనులు వెంటనే నిలిపివేసి అంబేద్కర్ కళాభవనాన్ని సంరక్షించాలన్నారు. బండారి శ్రీరాములు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ భూములను అన్యాక్రాంతం కాకుండా దళిత విద్యార్థి నిరుద్యోగ సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ భూములను సంరక్షించకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతమన్నారు.దళిత సంఘాల నాయకులు శ్రీరాములు యాదయ్య బండారి రాములు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## వారంతపు సమావేశం

కల్లూరు, ఏప్రిల్ 07(విజన్ ఆంధ్ర ) : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ చంద్రశేఖర్ ఆద్వర్యంలో వారంతపు సమావేశం నిర్వహించడం జరిగింది .త్రాగునీటి సమస్య,ఎస్సి కార్పొరేషన్ లోన్లు, ఇందిరమ్మ ఇళ్లు పథకం,ఉపాధి హామీ పథకం, శానిటేశాన్ గురించి కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తో సమీక్ష చేయడం జరిగింది. మండల ప్రత్యేక అధికారి పుష్పలత మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కార్యదర్శులకు ఆదేశించారు. ఈ రోజు తో ఎస్సి కార్పొరేషన్ లోన్లు దరఖాస్తు గడువు ముగిసినందున దరఖాస్తుదారులు ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, చదువుకున్న వాటికి సంబంధించిన ధ్రువపత్రాలు, అనుభవానికి సంబంధించి ఉన్న ధ్రువపత్రాలు,డ్రైవింగ్ సంబంచిన వారు లైసెన్స్, వ్యవసాయానికి, గేదెలకు అప్లై చేసినవారు పట్టదారు పాసు పుస్తకం నకలు మొదలగు ధ్రువపత్రాలు గురువారం ఎంపిడిఓ కార్యాలయం లో అందించాలని, ఇదివరకు దరఖాస్తులు ఇచ్చిన వారు పై వాటిలో అవసరం ఐనా సర్టిఫికెట్లు గురువారం లోపు కార్యాలయం లో అందించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలియజేశారు. ఎంపీడీఓ కార్యలయం లో దరఖాస్తులు ఇవ్వనివారి పేర్లు సెలెక్షన్ కమిటీ పరిగణనలోకి తీసుకోబడదని ఆన్లైన్ చేసిన వారు గమనించాలని ఎంపిడిఓ తెలియజేశారు.ఇందిరమ్మ ఇళ్లు కు సంబంచి ప్రభుత్వం ఇచ్చిన సూచనలు, మార్పులు, మినహాయింపులు వివరించడం జరిగినది.ఇట్టి సమావేశం లో మండల ప్రత్యేక అధికారి , ఎ ఈ హౌసింగ్, పంచాయితీ కార్యదర్శులు, మునిసిపాలిటీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధికి ఆరాధ్య ఫౌండేషన్ ముందడుగు.

### *శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన కౌన్సిలర్ గుంపల్లి కవిత*



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఏప్రిల్ 08 : ఆరాధ్య ఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో "సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలరింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్"ను ప్రారంభించి, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లోనే నెల రోజులపాటు కుట్టు శిక్షణ అందించబడింది. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేసి, స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ ఎంజి మణిసాగర్, ఎంజి భ్రమరాంబ దేశిటిక్యాల, కౌన్సిలర్ కవిత పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇటువంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఆరాధ్య ఇంటిగ్రేటెడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా పలువురు మహిళలు కుట్టు విద్యను అభ్యసించి, స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రి సేవలకు కమిషన్ ప్రశంసలు

- పీడియాట్రిక్, మెటర్నిటీ వార్డులు ఆదర్శం
- చిన్నారుల సంరక్షణ, ప్రసూతి సేవల్లో ఉన్నత ప్రమాణాలు
- కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి హర్షం



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మరియు సభ్యులు సింగరేణి ప్రధాన ఆసుపత్రిని సందర్శించి అక్కడి వైద్య సేవలను సమీక్షించారు. ఆసుపత్రిలోని పీడియాట్రిక్ (చిన్నారుల) మరియు మెటర్నిటీ (ప్రసూతి) వార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన కమిషన్ బృందం, అందుతున్న సేవలపై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసింది. ఆసుపత్రి వార్డులు పరిశుభ్రంగా ఉండటంతో పాటు, కార్పొరేట్ ఆసుపత్రులకు సమానంగా ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండటం కమిషన్ సభ్యులను ఆకట్టుకుంది. ముఖ్యంగా పీడియాట్రిక్ వార్డులో చిన్నారులకు అందిస్తున్న ప్రత్యేక చికిత్సలు, నియోనేటల్ కేర్ యూనిట్ సేవలను పరిశీలించి వైద్య సిబ్బంది అంకితభావాన్ని ప్రశంసించారు. ప్రసూతి వార్డులోని బాలింతలతో కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. డాక్టర్ల పర్యవేక్షణ, ఉచిత మందుల పంపిణీ, సిబ్బంది సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని రోగులు వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, "సింగరేణి ప్రధాన ఆసుపత్రి సందర్శన ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. చిన్నారుల ఆరోగ్యం, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయం. ముఖ్యంగా మెటర్నిటీ, పీడియాట్రిక్ వార్డులు అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించబడుతున్నాయి. యాజమాన్యం, వైద్య బృందం అంకితభావంతో సేవలు అందిస్తోంది" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్, ఏసీఎంఓ ఉష, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ అవినాష్, సైకియాట్రిస్ట్ విశ్వమేది, పెడియాట్రిషన్ అజయ్ భోంస్లే, హెల్త్ ఆఫీసర్ లలితతో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతలో ట్రాఫిక్ సిబ్బందికి అండగా ఎస్పీ

- సమ్మర్ కిట్ల పంపిణీ
- విధుల్లో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలి



కొత్తగూడెం, బ్యూరో ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర) : ఎండాకాలంలో తీవ్ర వేడిమిని ఎదుర్కొంటూ విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సమ్మర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి సిబ్బంది పనితీరును స్వయంగా తెలుసుకున్న ఎస్పీ, విధుల నిర్వహణలో ఎండ వేడిమి నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సమ్మర్ కిట్‌లో రౌండ్ టోపీ, కళ్లజోడు, వాటర్ బాటిల్, 30 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 60 మాస్కులు వంటి అవసరమైన వస్తువులను అందజేశారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై ఎక్కువసేపు ఉండే సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కిట్లు అందజేసినట్లు తెలిపారు. విధుల పరంగా గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఎండ నుంచి రక్షణ పొందేందుకు తరచూ నీరు తాగాలని, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణపై చర్యలు తీసుకోవాలి

- చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి



ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 8 ( విజన్ ఆంధ్ర ) : ఈ రోజు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాను సందర్శించారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మండలంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు మరియు ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి వేల్పుల విజేత అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య హక్కు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ స్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు మరింత చురుకుగా పనిచేసి, బాలల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి వేల్పుల విజేత మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలోనే రఘునాథపాలెం మండలాన్ని బాల్య వివాహ రహిత మండలంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. దీనికి స్పందించిన సర్పంచులు కూడా తమ సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, గ్రామ స్థాయిలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ జిల్లా లోని సర్పంచులు, పంచాయతీ కార్యద ర్శులను పటిష్టం గా బాలల రక్షణ కోసం పనిచేసేలా, బాలల హక్కులను తెలియ చేసేలా ప్రణాళికా బద్దం గా ముందుకు తీసుకెళ్తామని తెలియచేసారు.. జిల్లా ఆరోగ్య శాఖ అధికారి శ్రీ రామారావు మాట్లాడుతూ పోలియో రహిత జిల్లా గా ఖమ్మం జిల్లా ఉందని, ఆరోగ్యమైన బాలలను తయారు చేయడం లో మా వైద్య ఆరోగ్య శాఖ పని చేస్తుందని తెలియ చేశారు బాలల హక్కుల కమిటీ మెంబెర్ శ్రీమతి చందన మాట్లాడుతూ బాల్య వివాహలను అరికట్టాలని దాని కొరకు ప్రతి సర్పంచ్ దగ్గర బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది... బడికి వెళ్ళని పిల్లలు ఎంతమంది, స్కూల్ మానివేసిన పిల్లలు ఎంతమంది అనే లెక్క తప్పకుండా ఉండాలని దాని ఆధారం గా బాలల పరిరక్షణ ప్రణాళికలు తయారుచేయాలనీ తెలియచేసారు.. మరొక సభ్యురాలు సరిత మాట్లాడుతూ తల్లిదండ్రులు, టీచర్స్ ఎంత ముఖ్య భూమిక పోషిస్తారో, గ్రామ పెద్దలు గా సర్పంచులు కూడా పిల్లల పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు జిల్లాలోని ఎజూజాలు సమర్థవంతంగా పనిచేస్తున్నందుకు చైర్‌పర్సన్ సంతృప్తి వ్యక్తం చేసి, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.


# ప్రయాణ సమయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి..

- డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలు అరికట్టవచ్చు..
- సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నరసింహ..



సూర్యాపేట ఏప్రిల్ 08:(విజన్ ఆంధ్ర) : చివ్వెంల మండల పరిధి జాతీయ రహదారి 65పై మంగళవారం రాత్రి సమయంలో వల్లభాపురం గ్రామ శివారులో ఎచర్ల ముత్యాలమ్మ గుడి వద్ద జరిగిన డీసీఎం,టాటా ఎసి వాహనాల రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నర్సింహా పరిశీలించారు. ప్రమాదం జరగటానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.వాహన సామర్థ్యానికి మంచి ప్రయాణికుల రవాణా అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో అనేక ప్రజా అవగాహన సదస్సులు నిర్వహించి రోడ్డు ప్రమాదాల పట్ల విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వాహనదారులు నియమ నిబంధనలను పాటించకపోవడం అతివేగంగా వాహనాలు నడుపుతూ,రోడ్లపై పరిస్థితులను అంచనా వేయక, ముందు వెనక వాహనాలను గమనించక ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.ప్రమాదం సంభవించడానికి గల కారణాలను నివేదిక తయారు చేయాలని రోడ్డు సంబంధిత లోపాలు ఉంటే సంబంధిత అధికారులకు నివేదించాలని స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని తెలిపారు. ప్రయాణ సమయంలో వాహన అధికారులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు, డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలని రోడ్లపై ఉన్న ప్రమాదాలను, అడ్డంకులను గమనించాలని అన్నారు, సీటు బెల్టు పెట్టుకోవడం, నిదానంగా వాహనాలు నడపడం, ముందు వెనకాల ఉన్న వాహనాలను గమనిస్తుండడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.అనంతరం స్థానికులతో మాట్లాడి రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించారు. ప్రమాదం తీరుపై అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్థానిక ఎస్సై రత్నం ఉన్నారు.

# సర్వేపల్లి గ్రామంలో నీటి కొరత



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 8(విజన్ ఆంధ్ర) ఆత్మకూర్ మండలం సర్వేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని తెలిపారు.అదే గ్రామ సర్పంచ్ ఎస్సీ కాలనీలో నీరు రావడంలేదని అడిగితే నేను కారోబార్కు చెబుతానని చెప్తారు.తప్ప పరిష్కారం దిశగా పనులు జరగడం లేదు ఇదే విషయంపై గ్రామపంచాయతీ కారోబార్ ను అడగగా ఉదయం 12 గంటలకు పంపిస్తాను, గ్రామపంచాయతీ ట్యాంకర్ ను పంపిస్తాను అని చెప్పారు. ఇంతవరకు గ్రామపంచాయతీ సిబ్బంది గానీ పంచాయతీ కార్యదర్శి గాని ఇక్కడికి వచ్చి చూసింది లేదు నీళ్లు మాత్రం వస్తాయని చెప్తున్నారు.కానీ రావడం లేదు ఇలాంటి విషయాలను ఆదర్శ గ్రామంగాని ఎలా అభివృద్ధి పథంలో ముందుంటుందని కొందరు ప్రజలు అడుగుతున్నారు.కావున అధికారులు స్పందించి గ్రామ అభివృద్ధి పనులు అన్ని విషయాలు తెలుసుకోవాలని తెలియజేస్తున్నామని తెలిపారు.

# గోదావరి పుష్కరాలకల్లా భద్రాచలం ఆలయ అభివృద్ధి తొలి దశ పూర్తి

### ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశాలు



భద్రాచలం, ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర) : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులను గోదావరి పుష్కరాల నాటికి తొలి దశలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆర్కిటెక్ట్ కృష్ణమూర్తి పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ఐడీఓసీ కార్యాలయం నుండి కలెక్టర్ అంకిత్, దేవస్థానం ఈవో దామోదర్ రావు హాజరయ్యారు. శైలజా రామయ్యర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమి పూజ జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. మూడు దశలలో చేపట్టే ఈ ప్రాజెక్టులో తొలి దశ పనులను గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు. వచ్చే వారంలోనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనులకు ముందు నిత్యకళ్యాణ మండపం, దాసాంజనేయస్వామి మండపం, చిత్రకూట మండపం, దేవస్థానం కార్యాలయం, తూర్పు ప్రసాద కౌంటర్లు, మ్యూజియం, అద్దాల మండపం వంటి నిర్మాణాలను తొలగించాల్సి ఉంటుందని తెలిపారు. ఆలయ నిత్య కార్యక్రమాలకు అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వేగంగా చేయాలని ఆదేశించారు. టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత గడువులో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పుష్కరాల నిర్వహణకు అవసరమైన సదుపాయాలు, పుష్కర ఘాట్ల నిర్మాణం వంటి పనులను కూడా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక నోడల్ అధికారిని నియమిస్తామని చెప్పారు. పనుల్లో ఆలస్యం చోటుచేసుకుంటే వెంటనే తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొని పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ & బి ఈఈ నాగేశ్వరావు, దేవస్థానం డీఈ రవీంద్రనాథ్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దిశా సమావేశంలో అభివృద్ధి పనులపై కఠిన ఆదేశాలు

- గడువుల్లో పూర్తి చేయాలని ఎంపీలు, కలెక్టర్ స్పష్టం
- తాగునీరు, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- వేసవిని దృష్టిలో పెట్టుకుని చర్యలు వేగవంతం




కొత్తగూడెం, బ్యూరో ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన దిశా సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష జరిగింది. ఈ సమావేశానికి రామసహాయం రఘురామరెడ్డి అధ్యక్షత వహించగా, పోరిక బలరాం నాయక్ కో–చైర్మన్‌గా పాల్గొన్నారు. సమావేశంలో గత దిశా కమిటీ నిర్ణయాల అమలు, వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ఎంపి రఘురామరెడ్డి అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పనుల పురోగతిపై తరచూ నివేదికలు సమర్పించాలని సూచించారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో కేంద్ర నిధుల వాటా తగ్గిన అంశాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంపై ఆర్థిక భారం పెరిగిందన్నారు. గృహ నిర్మాణ శాఖలో మార్పుల వల్ల పేదలకు పథకాల అమలులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వేసవి నేపథ్యంలో తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రత, ఆహార నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, అంబులెన్స్, డయాలసిస్ సేవల విస్తరణపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సికిల్ సెల్ అనీమియా, హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాలను విస్తరించాలని పేర్కొన్నారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల కింద తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు పైప్‌లైన్ లీకేజీల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీల్లో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, ఆర్ & బి, విద్యుత్ శాఖల పనుల ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, కారణాలపై నివేదికలు సమర్పించాలని అధికారులను కోరారు. పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ, కేంద్ర పథకాల అమలు పట్ల సమగ్ర సమీక్ష జరిపినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు కూడా తాగునీటి సరఫరా అందించడంతో పాటు ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయడానికి శాఖల మధ్య సమన్వయం కీలకమని తెలిపారు. దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రాధాన్యతగా తీసుకుని వాటి అమలును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతపై రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని, వేసవిలో తాగునీరు, వైద్యం, విద్యుత్ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణకు కృషి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08,(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయడం ద్వారా మాత శిశు సంరక్షణకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ. శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. శుద్ధమైన త్రాగునీరు, నాణ్యమైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీల వివరాలు నమోదు చేసి సమయానుసారంగా చేసుకోవలసిన వైద్య పరీక్షలు, తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆసుపత్రులు, సామాజిక ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె, పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మాతా శిశు ఆసుపత్రి ఉన్న ప్రాంతంలో వరద నీటి ఇబ్బంది ఉన్నందున త్వరలో పూర్తి కానున్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. లక్షెట్టిపేట సామాజిక ఆసుపత్రి, బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తల నుండి వైద్యుల వరకు గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం స్టాఫ్ నర్సులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, స్నేహపూర్వక వాతావరణం లో వైద్య చికిత్స అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినచో కఠిన చర్యలు తప్పవు..

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..



సూర్యాపేట ఏప్రిల్ 08:(విజన్ ఆంధ్ర) : జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సూర్యాపేట నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల రిజిస్ట్రేషన్ చేయాలని, అర్హతలు వున్నవాటికి సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని,గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించినచో వాటిని మూసి వేయాలని అన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులపై, వాటి ప్రాంగణాలను సీల్ చేయడంతో సహా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నవీకరించబడిన రికార్డులు, వైద్య బృందాలచే క్రమమైన తనిఖీలు మరియు అమలు కోసం పోలీసుల సమన్వయంతో నిర్వహించాలన్నారు. తనిఖీ చేసిన 10 రోజుల్లోగా నిబంధనలను పాటించని ఆసుపత్రులను సీల్ చేయడానికి చర్యలు తీసుకోవాలి అన్నారు. పిసిపిఎన్ డిటి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,అన్ని రికార్డులను నవీకరించాలని అన్నీ అబార్షన్ ఆడిట్ చేయాలని,అబార్షన్ జరుగు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. తదుపరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా పెండెం వెంకటరమణ మాట్లాడుతూ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి 23 ప్రొవిజినల్, 28 పర్మినెంట్ అనుమతులు ఇచ్చామని, 31 ఎస్టాబ్లిష్మెంట్స్ తిరస్కరించమని, అర్హతలేని వైద్యుల స్కానింగ్ సెంటర్ మూసివేశామని తెలిపారు. ఈ కారక్రమశీలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జిజి హెచ్ సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్, డా ప్రవీణ్ కుమార్, డా వెంకటేశ్వర్లు, ఐఎంఏ ప్రెసిడెంట్ డా ఆనంద్, డి డబ్ల్యు ఓ నర్సింహా రావు, డీఈఓ అశోక్, డిప్యూటీ డిఎంహెచ్వో డా చంద్ర శేఖర్,డా మాధవ్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డా, కోటి రత్నం, డా ప్రసిద్ధ్, డా నాజియా,డా శ్రీశైలం, డిప్యూటీ డి ఇ ఎం సంజీవ్ రెడ్డి, ఉపేందర్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాలతో ట్రాఫిక్ సిబ్బందికి సన్ గ్లాసెస్ పంపిణీ



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని జిల్లాలకు సన్ గ్లాసెస్ పంపిణీని జిల్లా ఎస్పీ డి.జానకి బుధవారం తన చాంబర్లో స్వయంగా సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ట్రాఫిక్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా డిహైడ్రేషన్ సమస్యలు రాకుండా తరచూ నీరు, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, విధుల్లో ఉండగా తప్పనిసరిగా టోపీ, సన్ గ్లాసెస్ ఉపయోగించాలని, లెమన్ వాటర్, బట్టర్‌మిల్క్ వంటి ద్రవాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యసేవలను సంప్రదించాలని తెలిపారు. విధుల సమయంలో అలసట, తలనొప్పి, తల తిరగడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని, రోజువారీ విధుల మధ్య చిన్న విరామాలు తీసుకుంటూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీఎన్ కార్యాలయంపై వైసీపీ దాడిని అమానుషం.



నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర ) : హైదరాబాద్, ఏపీలోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ దాడి అమానుషమని టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు మహబూబ్ నగర్ పార్లమెంటు మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాఘవాచారి బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.వైసీపీ నేతలు, రౌడీ మూకలతో కలిసి దాడికి దిగడం మీడియా స్వేచ్ఛపై దాడి చేయడమేనని పేర్కొన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మీడియా సంస్థలపై, ఆంధ్రజ్యోతిపై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినా నిబ్బరంగా నిలిచాయి తప్ప భయపడలేదని పేర్కొన్నారు.రౌడీ మూకలను వెంటేసుకుని స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయం పైకి వెళ్లడం వైసీపీ విష సంస్కృతికి నిదర్శనం అన్నారు . ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులకు, దాడులకు, ఒత్తిళ్లకు భయపడకుండా ప్రజా గళంగా నిలిచే పత్రికను, ఛానెల్‌ను నడుపుతున్నారు. జర్నలిజంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అలాంటి సంస్థ పై వైసీపీ బెదిరింపులు పనిచేయవనిరాజధాని అమరావతి వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక దాడులు, నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతుందని ఆరోపించారు. ఆంధ్రజ్యోతి సంస్థపై వైసీపీ దాడిని అన్ని వర్గాలు ఖండించాలి. మీరు ఇలానే చేస్తే ప్రతి దాడులు కూడా ఉంటాయనే విషయాన్ని గుర్తుంచుకోండి. మీలాంటి తాటాకు చప్పులకు భయపడే వ్యక్తి ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ కాదు అనే విషయాన్ని ముందుగా తెలుసుకోండి. మీరు అధికారంలో ఉన్నప్పుడే భయపడలేదు ఇప్పుడు భయపడతాడా?...ఇప్పటికైనా మారండి లేదంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

## ఊట్కూర్ లో ఘనంగా సామూహికసీమంతాలు.



ఊట్కూర్, ఏప్రిల్ 8 ( విజన్ ఆంధ్ర) : ఊట్కూర్ మండల కేంద్రంలోని పాతపేటవీధిలోని7,9, అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం సర్పంచ్ ఎం రేణుక భరత్, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యురాలు సువర్ణ రవికుమార్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు ఘనంగా సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు అక్షర జ్ఞానంతో పాటు పాట పాటలు నేర్పించాలన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో కల్పించే వివిధ వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం మహాలక్ష్మి కమిటీ వేశారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత అంగన్వాడి కేంద్రానికి మొదటిసారి రావడంతో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోవిందప్ప, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, హర్ష పర్వీన్, ఏఎన్ఎం కవిత, వివో ఏ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఎండిఆర్-టీబీ చికిత్సలో శస్త్రచికిత్స కీలకం

**- వైద్య రంగంలో అధునాతన విధానాలు**

**- హైటెక్ యశోద హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ మంజునాథ్ బాలే**




కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్ 08.భారతదేశంలో ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారిన మల్టీడ్రగ్-రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ (ఎండిఆర్-టీబీ) నివారణలో బహుళ విభాగాల సమన్వయం ఎంతో అవసరమని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ మంజునాథ్ బాలే అన్నారు. బుధవారం యశోద హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణ టీబీ మందులకు లొంగని వ్యాధిని ఎండిఆర్-టీబీ గా పరిగణిస్తారని, దీని చికిత్స అత్యంత క్లిష్టమైనదని వివరించారు. డ్రగ్ థెరపీ ఈ వ్యాధి చికిత్సకు పునాది అయినప్పటికీ, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో శస్త్రచికిత్స ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు. ఊపిరితిత్తుల భాగానికి వ్యాధి పరిమితమైనప్పుడు, నిరంతర ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు, ఊపిరితిత్తులు దెబ్బతిన్న సందర్భాల్లో శస్త్రచికిత్సను సిఫార్సు చేస్తామన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి లోబెక్టమీ, సెగ్మెంటెక్టమీ వంటి అధునాతన విధానాలను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వ్యాధి నిర్వహణలో పల్మోనాలజిస్టులు, సర్జన్లు, మైక్రోబయాలజిస్టుల సమన్వయం రోగి ప్రాణాలను కాపాడుతుందని స్పష్టం చేశారు. టీబీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, మందుల వాడకంలో ఎట్టి పరిస్థితుల్లోనూ విరామం ఇవ్వకూడదని ఆయన సూచించారు. అనంతరం కరీంనగర్ కు చెందిన మహిళా కు యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ లో విజయవంతంగా చికిత్స అందించినట్లు తెలిపారు.అనంతరం మహిళా ఆమె తండ్రి యశోద హాస్పిటల్ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేట పట్టణ తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షుడి నియామకం



నారాయణపేట ఏప్రిల్ 8 (విజన్ ఆంధ్ర ) : నారాయణపేట పట్టణ తెలంగాణ రాష్ట్ర జాగృతి పార్టీ పట్టణ అధ్యక్షులుగా చంద్రు ముదిరాజ్ ను నియమించినట్లు నారాయణపేట జిల్లా తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ తెలిపారు.బుధవారం పట్టణంలోని కార్యాలయంలో పట్టణ కమిటీ అధ్యక్షులుగా చంద్రకు రాష్ట్ర పార్టీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క ఆదేశాల మేరకు నియామక పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో తెలంగాణ జాగృతి పార్టీని బలోపేతం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ జాగృతి పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని ఆయన కోరారు ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి పార్టీ నారాయణపేట పట్టణ అధ్యక్షులు సంక్లాపూర్ చంద్రు మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో తెలంగాణ జాగృతి పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు అంతేకాకుండా ప్రతి కార్యకర్త తో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన అన్నారు దీంతో తనను పట్టణ అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు కవితక్క తో పాటు నారాయణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి పార్టీ పట్టణ నాయకులు నరసింహ శ్రీనివాస్ రాజు మహిపాల్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి




ఖమ్మం అర్బన్,ఏప్రిల్ 8( విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని తెలంగాణ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అనుబంధం) జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ. 2,500 వారి వారి ఖాతాల్లో జమ చేయాలని, తులం బంగారాన్ని కళ్యాణానికి అందించాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ మహిళా సమాఖ్య -విస్తృత స్థాయి సమావేశం బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి అధ్యక్షతన -జరిగిన సభలో ఏపూరి లతాదేవి మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలలో ఉచిత బస్సు తప్ప దేనిని అమలు చేయలేదని అది కూడా ప్రయాణం ఒక ప్రహసంగా మారిందన్నారు. ప్రయాణికులకు తగిన రీతిలో బస్సులను ఏర్పాటు చేయకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని లతాదేవి తెలిపారు. మహిళా చట్టాల అమలులో బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రోజు రోజుకు మహిళలపై దాడులు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన -విబి జీ రాం జీ పథకంలో మార్పుల కారణంగా గ్రామీణ ప్రాంత మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విబి జీ రాం జీ పథకంలో రెండు సార్లు ఫోటో పద్ధతిని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పార్లమెంటు స్థానాల పునర్ వ్యవస్థీకరణలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ను నిర్ణయించాలని ఇందుకు సంబంధించి బిల్ పాస్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళా సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం పోరాట కార్యాచరణ రూపొందించుకునే క్రమంలో మే ఐదున కొణిజర్లలో మహిళా సమాఖ్య జిల్లా మహాసభను నిర్వహిస్తున్నట్లు లతాదేవి తెలిపారు. ఈ సమావేశంలో తాటి నిర్మల, మహిళా సమాఖ్య -ఇంచార్జి దొండపాటి రమేష్, నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, మందడపు రాణి, కె. విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ అసైన్డ్ భూమిని పేదలకు పంచాలి

**- భూ కబ్జాదారులను అరెస్టు చేయాలి**

**- అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07( విజన్ ఆంధ్ర ) : జిల్లాఅయినవోలు మండలం వెంకటాపూర్ గ్రామం లో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వెంకటాపూర్ గ్రామ రైతులు, పేదలు ధర్నా నిర్వహించారు . ఈ ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు బుధవారం హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చట్టవిరుద్ధంగా అసైన్డ్ భూములను కొందరు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. రెవెన్యూ అధికారుల అండదండలతో పేదల అసైన్డ్ భూములను భూకబ్జాదారులు ఆక్రమించుకున్నారని, వాటిని అధికారులు రద్దు చేసి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.వెంకటాపూర్ అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్న భూ కబ్జా దారులను నుండి భూమిని స్వాధీన చేసుకోవాలని అన్నారు. అట్టి అసైన్డ్ భూమిని తిరిగి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్న భూ కబ్జా దారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపూర్ లో అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. హసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అసైన్డ్ భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని ఎడల సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లాలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి పేదలకు పంపిణీ చేస్తామని అన్నారు.భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టాలు ఉపయోగించి కేసులు నమోదు చేయాలని,భూకబ్జాదారుల కొమ్ము కాస్తూ వారికి సహకరించిన రెవెన్యూ అధికారుల సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, జిల్లా నాయకులు ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, కర్రె లక్ష్మణ్, అలువాల రాజు, పద్మ, మాలోతు శంకర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్‌లో డిప్యూటీ మేయర్‌కు చాంబర్ కేటాయించడం సిగ్గుచేటు

**- బిఆర్ఎస్ విధానాలు బిజెపి అవలంబిస్తుంది**

**- బిజెపికి అనుకూలంగా మున్సిపల్ కమిషనర్**




కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్ 08.కరీంనగర్ నగర పాలక సంస్థలో మార్పు తెస్తామని చెప్పినటువంటి బిజెపి రెండు నెలలు కాకముందే బిఆర్ఎస్ అవలంబించినట్టుగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ డిప్యూటీ మేయర్ ఛాంబర్ ప్రారంభించుకోవడం చూస్తుంటే అవినీతికి బిజెపి కూడా ఏం తక్కువ కాదని నిరూపించుకుంటుందని లిసిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్సులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులులి విమర్శించారు.నగరపాలక సంస్థలో మున్సిపల్ కమిషనర్ బిజెపికి అనుకూలంగా వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. గతంలో మున్సిపల్ లో డిప్యూటీ మేయర్ ఛాంబర్ ను ఏర్పాటు చేస్తే బిజెపి పార్టీతీవ్రంగా వ్యతిరేకించి పోరాటాలు చేసిందని కానీ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం గత పాలనలో అవలంబించిన విధానాలే బిజెపి కూడా అవలంబించడం దుర్మార్గమైన చర్యని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర మంత్రిని అడ్డుపెట్టుకొని డిప్యూటీమేయర్ చాంబర్ ఏర్పాటు చేశారని ఇప్పుడు కేంద్రమంత్రి నీ అడ్డుపెట్టుకొని ఏర్పాటు చేశారని వారికి వీరికి ఏమీ తేడా లేదని అధికార దాహం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రథమ పౌరుడైన మేయర్ మాత్రమే చాంబర్ ఉండాలని డిప్యూటీ మేయర్ కు ఛాంబర్ ఉండాలనిఏనిబంధనలో లేదని కానీ ప్రజాధనం కొల్లగొట్టడానికి బిజెపి నిబంధనలను తుంగలో తొక్కి అవినీతికి పాల్పడాలని చూస్తుందని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై, డిప్యూటీ మేయర్ చాంబర్ ఏర్పాటుపై సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు,న్యాలపట్ల రాజులు హెచ్చరించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలు - కలెక్టర్




కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 8 (విజన్ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా, ఐడిఓసి సమావేశ మందిరంలో సురక్షిత మాతృత్వం కార్యక్రమం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణకు సురక్షిత మాతృత్వం కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లి, శిశు ఆరోగ్యం రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యమైన అంశమని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ప్రసూతి సేవలను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఆరోగ్య సిబ్బంది గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మరింత చురుకుగా పనిచేయాలని ఆదేశించారు.అంగన్‌వాడీ మరియు ఆశా కార్యకర్తలు గ్రామ స్థాయిలో గర్భిణీలను గుర్తించి వారికి అవసరమైన పరీక్షలు, పోషకాహారం, టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సురక్షిత మాతృత్వం పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్ లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, ప్రసవానికి ముందు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, అలాగే తల్లి, శిశువు సురక్షితంగా ఉండే విధానాలపై అవగాహన పెంపొందించడం.ఈ కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని, గర్భధారణ సమయంలో తల్లులు ఎదుర్కొనే సమస్యలు, వాటి నివారణ మార్గాలు, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే సురక్షిత ప్రసవం కోసం ఆసుపత్రుల్లోనే ప్రసవం జరగాలని సూచించారు.ఈ వర్క్‌షాప్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ సమాజంలో సురక్షిత మాతృత్వంపై అవగాహన పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఏం హెచ్ ఓ రవీందర్, వైద్య శాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి లోపు విగ్రహం ఏర్పాటు చేయాలి

– లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తాం



జడ్చర్ల, ఏప్రిల్ 8, విజన్ ఆంధ్ర: ఈ నెల 14న జరగనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి లోపు బాలనగర్ మండల కేంద్రం ఎన్ హెచ్ -44 బ్రిడ్జి కింద అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని వివిధ కుల సంఘాలు, అంబేద్కర్ వాదులు తీవ్రంగా డిమాండ్ చేశారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్య ధోరణిపై మండిపడ్డ నాయకులు, "ఇంకా ఆలస్యం చేస్తే పరిస్థితులు అదుపులో ఉండవు" అని గట్టిగా హెచ్చరించారు. పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్‌ల ద్వారా పదవులు పొందిన ప్రజాప్రతినిధులు అదే మహనీయుడిని విస్మరించడం దురదృష్టకరమని, ఇది సమాజానికి అవమానకరమని విమర్శలు గుప్పించారు. "నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఉండే నాయకులను ప్రజలు గమనిస్తున్నారని" అంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని సంబంధిత అధికారులతో సమావేశమై విగ్రహం ఏర్పాటు పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేపడతామని వారు స్పష్టం చేశారు. "ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించకపోతే ప్రజల ఆగ్రహం ఉప్పొంగుతుందని ఆ తర్వాత జరిగే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాలని అంబేద్కర్ వాదులు గట్టిగా హెచ్చరించారు.

## చదరంగం ఆటతో విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుంది.



ఊట్కూర్, ఏప్రిల్ 8 ( విజన్ ఆంధ్ర) : చదరంగం ఆట మేధాశక్తిని పెంపొందిస్తుందని పెద్దపోర్ల సర్పంచ్ బోయిన్ పల్లి కాశమ్మ, బిజెపి సీనియర్ నాయకుడు బోయిన్ పల్లి నరేష్ కుమార్ అన్నారు. బుధవారం ఊట్కూర్ మండల పరిధిలోని పెద్దపోర్లలో సుభిక్ష ఫౌండేషన్ సభ్యుడు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో చదరంగం బోర్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగం పోటీల వల్ల మానసిక ఉత్తేజం పెరగడంతో పాటు విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ, పాఠశాల విద్యార్థులకు చదరంగం బోర్డులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి కుమార్, ప్రధానోపాధ్యాయులు నర్సింగప్ప, గ్రామ బీజేపీ అధ్యక్షులు శివ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ,బోయినపల్లి కృష్ణయ్య, సి ఆర్ పి రాజశేఖర్ గౌడ్, కృష్ణ వార్డ్ మెంబెర్స్ మౌలానా,రమేష్,సంటి రవి సత్యం అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్**




ఖమ్మం,ఏప్రిల్ 8( విజన్ ఆంధ్ర ) :ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. నగరంలో సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పాల్పడి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులకు 14 వేల రూపాయలు, రాంగ్/ అపోజిట్ డ్రవింగ్ చేస్తున్న వాహనాలకు 17 వందల రూపాయలు వరకు జరిమానా విధించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిదంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. పెండింగ్ ఛానళ్లు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ఇందిరమ్మ చీరలు, రేషన్ కార్డులు అందించిన ఎంపి

**- రఘురాం రెడ్డి**



ఖమ్మం రూరల్ , ఏప్రిల్ 8 ( విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ చీరలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం దానవాయిగూడెంలో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా..రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుశీబూరు దయాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూస్తోశీదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండల్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ హరినాధ బాబు, కార్పొరేటర్ లలితారాణి, చల్లా కృష్ణ, జంగం భాస్కర్, కృష్ణ గౌడ్, భట్టపోతుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తల్లంపాడు వద్ద అమ్మ హోటల్ కు శ్రీకారం.. తల్లంపాడు వద్ద ప్రధాన రహదారి వెంట నూతనంగా అమ్మ హోటల్ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. నమ్మకం, నాణ్యతలో ఇప్పటికే పేరొందిన అమ్మ హోటల్.. ఇక్కడ కూడా అంతే విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## శ్రీ ఐక్య డిజిటల్ ప్రింటింగ్ హబ్' ప్రారంభం



హన్మకొండ జిల్లా ప్రతినిధి అ ఏప్రిల్ 08 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ నయీమ్ నగర్ లో శ్రీ ఐక్య డిజిటల్ హబ్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నాగూర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ యువజన నాయకుడు విష్ణు రెడ్డి యజమాని విక్రమ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యువకులు ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వచ్ఛందంగా వ్యాపారాలు నిర్మించుకొని స్వయం ఉపాధి పొందుతున్నందుకు ఈ సందర్భంగా యజమాన్యాన్ని అభినందించారు. కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ యువకులు వ్యాపారంగంలో అభివృద్ధి చెందాలని, స్వయం ఉపాధి వైపు అడిగేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు, వ్యాపారస్తులకు అత్యాధునిక డిజిటల్ ప్రింటింగ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన నిర్వాహకులను అభినందించారు. ఈ హబ్‌లో ఫ్లెక్స్ ప్రింటింగ్, యువీ డిజిటల్ ప్రింటింగ్, బ్యానర్, బుక్ ప్రింటింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు విక్రమ్, మోహన్ రావు తెలిపారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగంపల్లి సంజీవ్ కుమార్ ముదిరాజ్ అన్నారు. డీసీసీ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి నాయకుడు,, కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డీసీసీ కమిటీ నూతన కార్యవర్గం కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులకు నియామకపత్రాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకం అయిన తర్వాత మహబూబ్ నగర్ కు మొదటిసారిగా వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ కు స్వాగతం పలకడానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. డీసీసీ కమిటీ నియామకంతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తల సహకారంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. రానున్న 2029 ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావడానికి ప్రతి కార్యకర్త పట్టుదలతో కృషి చేయాలని సంజీవ్ ముదిరాజ్ కోరారు.

## నోటి ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన అవసరం

**-పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డా.సోనియా దత్తా**



హైదరాబాద్, ఏప్రిల్ 08 (విజన్ ఆంధ్ర) : నోటి ఆరోగ్యంతో శారీరక ఆరోగ్యం ముడిపడి ఉందని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డా.సోనియా దత్తా(ఎండీఎస్, పీహెచ్డీ) బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ నోటి ఆరోగ్య రీసెట్ అనేది దంత పరిశుభ్రత, మొత్తం ఆరోగ్యం మధ్య ఉన్న కీలక సంబంధం అ అన్నారు. శరీర పోషణ, నిద్ర పట్ల మాత్రమే శ్రద్ధ పెట్టి నోటి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయడం మంచిది కాదని అన్నారు. బ్యాక్టీరియా చేరికను తొలగించేందుకు ప్రతిరోజూ రెండు నిముషాల పాటు దంతాలతో పాటు నాలుక శుభ్ర పరచుకోవాలని సూచించారు. ఈ నూతన సంవత్సరంలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆమోద ముద్రను కలిగిన డాబర్ రెడ్ వంటి ఉత్పత్తులు, సంప్రదాయ జ్ఞానం, ఆధునిక క్లినికల్ ధృవీకరణ మధ్య సమతుల్యాన్ని కోరుకునే వారి ప్రాధాన్య ఎంపికగా మారుతున్నాయని అన్నారు. నోటి ఆరోగ్యంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్ అంకిత్ రాకతో గ్రామాల్లో మెరిసిన చలి వేంద్రాలు.

**- జిల్లా కలెక్టర్ పనితీరు పై హర్షం వ్యక్తం చేసిన ప్రజలు.**




జూలూరుపాడు ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ రాక తో మొదలైన చలివేంద్రాల పర్వం జూలూరుపాడు ఏప్రిల్ 7న మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అంకిత్ ఆసుపత్రి లో రోజు వడదెబ్బల కేసులు నమోదు కావడంతో మండలం లో ఎందుకు చలివెంద్రాలు ఏర్పాటు చేయలేదు ప్రశ్నించిన కలెక్టర్ ఇప్పటే ఆలస్యం అయినందున తక్షణమే చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వెంటనే గ్రామ గ్రామాన పంచాయతీ సచివాలయాల ముందు వెలిసిన చలి వేంద్రాలు వేసవికాలం వడదెబ్బలకు ప్రజల ఆరోగ్య దృష్టి మండల వ్యాప్తంగా ఓ ఆర్ ఎస్ పంపిణీ చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని మనండల పంచాయతీ ల అభివృద్ధి అధికారి ఎంపీడీవో ను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. కలెక్టర్ అంకిత్ ఆదేశాలకు స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్ ల సహకారం తో పారిశుద్ధ్య కార్మికుల తో పంచాయతీ కార్యదర్శులు ప్రారంభించి చలి వేంద్రాల సేవలో అందుబాటులోకి తెచ్చారు. ఈ సేవలపట్ల ప్రజలకు ముఖ్యంగా గ్రామాలకు వచ్చిన వలస కూలీలకు మంచినీటి సమస్యను పరిష్కరించినందుకు ప్రజలు ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు .

## యాదాద్రిలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 ( విజన్ ఆంధ్ర,) : యాదాద్రి: ఈరోజు యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని జి డబుల్ ఎంసీ 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గుంజే సాయి కుమార్ గారు కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వైభవాన్ని ప్రశంసించిన సాయి కుమార్, ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు.

# మాతా శిశు కేంద్రాన్ని మహత్తరంగా తీర్చిదిద్దండి..

**- అత్యుత్తమ సేవలకు కేరాఫ్ అడ్రస్ గా నిలపండి..**

**- చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేయండి..**

**- అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం..**

**- కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్ 08.కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మరింత మహత్తరంగా తీర్చేదిద్దాలని ఇందుకు వైద్యాధికారులు వైద్య నిపుణులు సిబ్బంది కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు.99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన సేఫ్ మదర్స్ డే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాతా శిశు కేంద్రంలో అన్ని విభాగాలను సందర్శించారు.గైనకాలజిస్టులు పిల్లల వైద్య నిపుణులు రేడియాలజిస్టులతో చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలని సూచించారు.అదనంగా ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మెటర్నిటీ వార్డులు స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న పోషకాహారానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు సమయానికి పోషకాహారం అందించాలని ఆదేశించారు. పోషకాహారానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఇండెంటు సరిచూసుకోవాలన్నారు. సమయానికి చిన్నారులకు ఆహారం అందించాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డిఈఐసి) ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు.వివిధ వ్యాధులతో చికిత్స పొందుతున్న వారు.శారీరకంగా మానసికంగా ఎదుగుదల తక్కువ ఉన్నవారు పుట్టుకతో వచ్చిన సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్య బృందానికి సూచించారు,వారికి అన్ని విధాలుగా వైద్య సేవలు అందించాలని ప్రైవేట్ ఆస్పత్రిలకు దీటుగా ఏమైనా వైద్య పరికరాలు అవసరం ఉంటే మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. చిన్నారులకు ఏ లోటు రాకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. ఏ ఇబ్బంది వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మొత్తానికి కరీంనగర్ మాత శిశు ఆరోగ్య కేంద్రం అంటే చిన్నారుల వైద్య సంరక్షణ విషయంలో మంచి గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు మాతా శిశు ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు అందరూ కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.చిన్నారుల వైద్య సంరక్షణ చర్యలకు సంబంధించి సౌకర్యాలు.. సదుపాయాలు ఇతరత్రా అధునాతన పరికరాలు అందించే విషయంలో ఏ సహాయం కావాలన్నా అందిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తానికి చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వైద్య బృందం కృషి చేయాలని సూచించారు,చిన్నారులు వారి తల్లిదండ్రులతోనూ వైద్య సేవల విషయంలో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ జి వీరారెడ్డి, ఏఆర్ఎంఓ నవీనా, సుధాకర్, డిప్యూటీ సూపరిండెంట్ ఉదయ్ ఆదిత్య గైనకాలజిస్టు పిల్లల వైద్య నిపుణులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోటు రంగారావు మీద పెట్టిన దేశద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలి

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్**




ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 8( విజన్ ఆంధ్ర ) : సిపిఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయిన పోటు రంగారావు మీద కేంద్ర ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ పెట్టిన దేశద్రోహం, ఉప, తదితర కుట్ర కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ నాయకులు కేజీ రామచందర్, కే రమ, కే రంగారెడ్డి, మాజీ ఇల్లందు ఎమ్మెల్యే,పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య తదితరులు డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రెస్మీట్లో వారు పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద ప్రజల మీద మోపుతున్న దేశద్రోహం, కుట్ర కేసులను,ప్రశ్నించి, వ్యతిరేకిస్తున్నందుకు, నిరసన తెలియపరచినందుకు సహించలేక బంధించుటకు ప్రభుత్వం అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తుందని వారు విమర్శించారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చట్టబద్ధంగా బహిరంగ కార్యకలాపాలను నిర్వహిస్తూ, ప్రజా సమస్యల మీద పోరాడుతున్నదని, పాలకవర్గాలు పెట్టుబడిదారీ వర్గాలు ప్రజలను దోపిడీ చేస్తున్న తీరుతేన్ను లను ప్రజలకు వివరించి చైతన్య పరుస్తున్నందుకు తప్పుడు కేసులను బనాయించి జైలలో బంధించటానికి పూనుకున్న దని వారి విమర్శించారు. ప్రొఫెసర్ సాయిబాబా, జేఎన్యు యూనివర్సిటీ నాయకుడు ఉమర్ ఖలీదు, హర గోపాల్, విమలక్క తదితరుల మీద కూడా తీవ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం దేశద్రోహం కేసులను మోపిందనీ బెదిరి పాలకవర్గాలు వాటినే ఎత్తివేసిందని వారు తెలిపారు. అప్రాసులో ఒక బాలిక మీద అత్యాచారం జరిపితే న్యూస్ ని కవర్ చేయడానికి వెళ్లిన కప్పని మీద కూడా ఉప కేసు మోపి జైల్లో బంధించిందని ఈ చర్య అప్ర ప్రజాస్వామికమైనదని వారు విమర్శించారు. పోటు రంగారావు 50 సంవత్సరాల నుండి విప్లవోద్యమంలో, పి డి ఎస్ యు, పి వై ఎల్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో సిపిఐ ఎంఎల్ ప్రజా పందాలంటే విప్లవ పార్టీలలో సుదీర్ఘకాలం పోరాటాలలో పాల్గొన్నారు తెలియపరిచారు అందుకు కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద పోరాడుతున్నందుకు కట్టడి చేయటానికి తప్పుడు ఆరోపణలు చేసి కుట్ర కేసులు బనాయిస్తుందని, ఇది ఇది దోపిడీ పాలకవర్గాలకు నచ్చుటం లేదని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బనాయించిన దేశద్రోహం ఉపలాంటి కుట్టపూరితమైన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే సూర్యం ఎస్ఎల్ పద్మ, సదానందం ఎం కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులుగుర్రం అచ్చయ్య, సీ వై పుల్లయ్య, ఆవుల అశోక్, జిరామయ్య, పార్టీ జిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు, కమ్మ కోమటి నాగేశ్వరరావు,టి ఝాన్సీ, ఎన్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలను గుర్తించి వైద్య సేవలందించాలి

**- మాతృ మరణాలపై వైద్య సిబ్బందితో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : జిల్లాలో మాతృ మరణాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఏప్రిల్-2025 నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 7 గురు గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయములో వివిధ కారణాలతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహబూబ్ నగర్ లో 5 గురు, పట్టణంలోని ఎారా హాస్పిటల్ లో ఒకరు, హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి లో ఒకరు మరణించడం జరిగిందని వైద్య శాఖ అధికారులు వివరించారు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, ఆరోగ్యసిబ్బందికి మాతృ మరణాలు తగ్గించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో నమోదైన మాతృ మరణాల పరిస్థితిని సమగ్రంగా విశ్లేషిస్తూ, వాటి కారణాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆమె స్పష్టం చేశారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, హై రిస్క్ గర్భిణీలను ముందస్తుగా గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచడం కీలకమని కలెక్టర్ సూచించారు. గ్రామస్థాయిలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన సిబ్బంది, ఔషధాలు, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అత్యవసర ప్రసూతి సేవలు అందించేందుకు 24 గంటల సేవలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, రిఫరల్ కేసులను వేగంగా ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించే విధానాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి మాతృ మరణాన్ని సీరియస్‌గా తీసుకుని, దాని పై డీటైల్‌గా విచారణ జరిపి నివేదిక సమర్పించాలని వైద్య అధికారులకు ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. కృష్ణ సమావేశంలో మాట్లాడుతూ, ఇప్పటికే తీసుకుంటున్న చర్యలను వివరించారు. మెడికల్ ఆఫీసర్లు, ఇతర వైద్య అధికారులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డా.శివ కాంత్ తదితరులు పాల్గొన్నారు

# మాతృ మరణాలు నివారణకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : జిల్లాలో మాతృ మరణాల నివారణకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఏప్రిల్-2025 నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 7 గురు గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయములో వివిధ కారణాలతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహబూబ్ నగర్ లో 5 గురు, పట్టణంలోని ఎారా హాస్పిటల్ లో ఒకరు, హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి లో ఒకరు మరణించడం జరిగిందని వైద్య శాఖ అధికారులు వివరించారు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, ఆరోగ్యసిబ్బందికి మాతృ మరణాలు తగ్గించుటకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో నమోదైన మాతృ మరణాల పరిస్థితిని సమగ్రంగా విశ్లేషిస్తూ, వాటి కారణాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఆమె స్పష్టం చేశారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, హై రిస్క్ గర్భిణీలను ముందస్తుగా గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచడం కీలకమని కలెక్టర్ సూచించారు. గ్రామస్థాయిలో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన సిబ్బంది, ఔషధాలు, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అత్యవసర ప్రసూతి సేవలు అందించేందుకు 24 గంటల సేవలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, రిఫరల్ కేసులను వేగంగా ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించే విధానాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి మాతృ మరణాన్ని సీరియస్‌గా తీసుకుని, దాని పై డీటైల్‌గా విచారణ జరిపి నివేదిక సమర్పించాలని వైద్య అధికారులకు ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. కృష్ణ సమావేశంలో మాట్లాడుతూ, ఇప్పటికే తీసుకుంటున్న చర్యలను వివరించారు. మెడికల్ ఆఫీసర్లు, ఇతర వైద్య అధికారులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డా.శివ కాంత్ తదితరులు పాల్గొన్నారు


## సబ్ స్టేషన్ లో రాచుకున్న అగ్ని ప్రమాద ఘటన.

**- ఫైర్ సిబంది రాక తో అదుపులోకి వచ్చి మంటలు.**



జూలూరుపాడు ఏప్రిల్ 9 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ లో వాతావరణం లో ఉష్ణోగ్రత పెరిగింది. మిట్ట మధ్యాహ్నం వేళ జూలూరుపాడు విద్యుత్ సబ్ స్టేషన్ లో గుండె పుడి ఫీడర్ ట్రిప్ అయినందున ఆ సమయంలో తీగల పైనుంచి నిప్పురవ్వలు కిందికి పడి కింద ఉన్న చెత్తా చెదారానికి మంటలు అంటుకొని మంటలు వ్యాప్తి చెందాయి. విద్యుత్ సిబ్బంది, చుట్టుప్రక్కల ఉన్న స్థానికులు మంటలను ఆర్పేందుకు శ్రమించారు. అయినా సరే మంటలు అదుపులోకి రాకపోవడం తో కొత్తగూడెం ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేసి సమాచారం అందించారు స్పందించిన ఫైర్ సిబంది వచ్చి ఫైర్ ఇంజన్ ద్వారా మంటలను అదుపు చేయడం తో సిబంది ఊపిరి పీల్చుకున్నారు.

## చౌడం వారి పెళ్లి సందడి లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



జూలూరుపాడు ఏప్రిల్ 9 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండల కేంద్రంలో ఎల్లంకి గార్డెన్ పెళ్లి సందడి లో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాళ్ళ దుర్గ ప్రసాద్ లో వినోబనగర్ గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చౌడం నరసింహారావు విజయ (బృహస్పతి ) దంపతుల. కుమార్తె (అభినయ వెడ్స్ సంజయ్) పెళ్లి సందడి లోపాల్గొన్న ఎమ్మెల్యే రామకృష్ణ నాయక్ నవ వధువు ల ను శాస్విర్వదించి అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ మండల నాయకులు రాంబాబు లచ్చు నాయక్ జూలూరుపాడు మాజీ ఎం పీ టీ సీ దుద్దుకూరి మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.